# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.05-01-2007 శుక్రవారము మధ్యాహ్నం 3.00 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 28-12-2006.

సెక్రటరీ ఇన్‌ఛార్జి, విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

**1/450-** ది.24-11-2006 శుక్రవారము ఉదయం గం.10.30 ని॥లకు మరియు ది.25-11-2006 శనివారము ఉదయం గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/451-** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

**3/452-** కార్పొరేషన్ వారి తీర్మానము నెం.8, తేది: 29-5-06 ద్వారా అసిస్టెంట్ కమీషనర్ల పోస్టుల యందు ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయుటకుగాను శ్రీమతి బి.దమయంతి, అడిషనల్ ఎకౌంటెంట్ మరియు శ్రీ ఎ.మధుసూధన రావు, మేనేజరు పేర్లను ప్యానల్ లిస్టు ద్వారా ఆమోదించియున్నారు.

సదరు ఇద్దరి పేర్లను ప్రభుత్వము వారికి ఈ ఆఫీసు లేఖ నెం.ఆర్.సి.సి1-5788/93, తేది: 14-6-06 ద్వారా అసిస్టెంట్ కమీషనర్లుగా పదోన్నతి (ప్రమోషన్) కల్పించకోరుతూ సిఫార్సు చేయటమైనది.

పైన పేర్కొన్నవారలకు ప్రభుత్వము పదోన్నతి కల్గిస్తూ, ఉత్తర్వులు జారీచేసిన పిదప, రాబోవు ఖాళీలను దృష్టిలో ఉంచుకొని సూపరింటెండెంట్ పోస్టు సదరు పైన తెల్పిన పోస్టులకు ఫీడర్ పోస్టు అయినందున ప్రస్తుతము సూపరింటెండెంట్లుగా పనిచేయుచున్న వారి సీనియారిటీ ప్రాతిపదికగా మేనేజరు / అకౌంటెంటు/ అడిషనల్ అకౌంటెంట్ల ప్యానల్‌ను ఈ క్రింద పేర్కొన్న విధముగా తయారు చేసి సదరు ప్యానల్‌ను కౌన్సిల్ వారి ముందు సమర్పించటమైనది.

| వరుస నెం. | ఉద్యోగి పేరు | హోదా | సంబంధిత హోదాలో చేరిన తేది | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | శ్రీ టి.రాంగోపాల్ | సూపరింటెండెంట్ | 29-10-94 | సదరు ఉద్యోగిపై అభియోగములు మోపబడియున్నవి. |
| 2 | శ్రీమతి బి.లలితాంబ | సూపరింటెండెంట్ | 28-10-94 | -- |
| 3 | శ్రీ యం.వి.పూర్ణచంద్రరావు | సూపరింటెండెంట్ | 23-11-95 | -- |
| 4 | శ్రీ పి.వి.శంకర్ | సూపరింటెండెంట్ | 23-11-95 | -- |
| 5 | శ్రీ డి.నరసింహారావు | సూపరింటెండెంట్ | 20-12-96 | -- |
| 6 | శ్రీ యం.వి.సుబ్బారావు | సూపరింటెండెంట్ | 19-12-96 | -- |
| 7 | శ్రీమతి ఎ.నాగకుమారి | సూపరింటెండెంట్ | 14-07-97 | -- |

పైన పేర్కొన్న లిస్టు నందలి వరుస నెం.1 పై అభియోగములున్న కారణముగా వరుస నెం.2 నుండి 7 వరకు గల ప్యానల్‌ను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపుటకుగాను, కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ వ్రాసిన సూచనను చదవడమైనది. (ఆర్.సి.సి1-2349/93).

**4/453-** విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము **17** సూపరింటెండెంట్ పోస్టులు కలవు. అందులో ప్రస్తుతము **2** సూపరింటెండెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నవి. అవి శ్రీ బి.వి.ఎస్.నాగరాజు,సూపరింటెండెంట్ అకౌంటెంట్‌గా పదోన్నతి పొందుట వలన మరియు శ్రీమతి బి.చిరంజీవిగారు ది.**31-8-06**న పదవీ విరమణ చేయుట వలన సదరు ఖాళీలు ఏర్పడినవి.

కావున సదరు రెండు ఖాళీలను మరియు భవిష్యత్తులో రాబోవు ఖాళీలను భర్తీ చేయుటకు, సూపరింటెండెంట్ పోస్టుకు ఫీడర్ కేటగిరి అయిన సీనియరు అసిస్టెంట్‌ల నుండి భర్తీ చేయవలసి వున్నది.

కావున యీ దిగువ పేర్కొనబడిన సీనియర్ మోస్టు సీనియర్ అసిస్టెంట్లు **7** గురిని ప్యానలు నందు వుంచుచూ, సదరు ప్యానలును ఆమోదించుటకు కార్పొరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. సీనియర్ అసిస్టెంట్ల జాబితా :

| | | |
|---|---|---|
| **1)** | శ్రీమతి వి.నాగమణి | సీనియర్ అసిస్టెంటు |
| **2)** | శ్రీమతి సిహెచ్.అనసూయాదేవి | సీనియర్ అసిస్టెంటు |
| **3)** | శ్రీ బి.రామకృష్ణా రావు | సీనియర్ అసిస్టెంటు |
| **4)** | శ్రీ ఎల్.పార్థసారథి | సీనియర్ అసిస్టెంటు |
| **5)** | శ్రీ పి.సి.విజయ్ కుమార్ | సీనియర్ అసిస్టెంటు |
| **6)** | శ్రీ ఎన్.బాబూరావు | సీనియర్ అసిస్టెంటు |
| **7)** | శ్రీ కె.కృష్ణా | సీనియర్ అసిస్టెంటు |

**(ఆర్.సి.సి1-38970/93).**

5/454- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక ఖాళీ స్థలములు, మార్కెట్ కాంప్లెక్సులు నిరుపయోగముగా వుండి వాటిపై ఏ విధమైన (లేదా ఆశించిన ప్రతిఫలము) ఆదాయము రాకపోవుటయే గాక కొంతమేర ఆక్రమణలు జరుగు అవకాశము కూడా కలదు.

సదరు ఖాళీ స్థలములు, మార్కెట్లు మొదలైనవి అతి విలువైనవి అయి వుండి వాటిపై తగినంత ఆదాయము రాకపోవుటచే పై వాటిని గరిష్ట స్థాయిలో ఉపయోగించుకొనుటకుగాను అందు వివిధ రకములైన ఆదాయము యిచ్చు నిర్మాణములు చేపట్టవలసిన అవసరము ఎంతైనా కలదు.

కావున సదరు స్థలములను పై విధముగా అభివృద్ధి చేయు క్రమములో ప్రస్తుతము కార్పోరేషను వారి ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము వారిచే ప్రోత్సహించబడుచున్న పబ్లిక్, ప్రయివేట్ సంస్థల భాగస్వామ్యముతో అత్యాధునిక షాపింగ్ మాల్స్, మల్టిప్లెక్స్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు మొదలగు నిర్మాణములు చేపట్టి కార్పోరేషనుకు ఆదాయ వనరులు వచ్చుటకు హైదరాబాద్ మరియు విశాఖపట్నం నగరములలో పి.పి.పి. విధానములో చేపట్టిన చర్యలవలే యిచ్చట కూడా తగిన చర్యలు తీసుకొనవలసిన అవసరమున్నది.

అందుపై గవర్నరుపేట యందు గల బీసెంట్ రోడ్డు ప్రాంతము నగరములోనే అతి ముఖ్యమైన వ్యాపార కూడలి అయినందున సదరు రోడ్డు నందు గల స్థలముల విలువ నగరములోనే అతి ఎక్కువగా అయివున్నదనియూ.

సదరు బీసెంట్ రోడ్డు నందు ఈ క్రింది ఆస్థులు నగరపాలక సంస్థకు కలవు.

| | | | |
|---|---|---|---|
| 1) | మహంతీ మార్కెట్ (చేపల మార్కెట్) | -- | 1735 చ.గ.లు సుమారుగా |
| 2) | గోవిందరాజులు మార్కెట్ | -- | 1863 ,, |
| 3) | అన్సారీ పార్కు | -- | 1958 ,, |
| 4) | వి.హెచ్.ఆర్. కాంప్లెక్సు | -- | 1722 ,, |

సదరు పై నాలుగు స్థలములలో ఒకటైన అన్సారీ పార్కు స్థలముపై ఏ విధమైన ఆదాయము వచ్చుట లేదు. మిగిలిన మూడు ఆస్థులపై కూడా సదరు ఏరియాలో వున్న స్థలము

విలువకు సరిపడా నగరపాలక సంస్థకు అదాయము రానందున సదరు మొత్తము స్థలములలో వివిధ రకములైన ఆదాయమును యిచ్చు నిర్మాణములు చేపట్టి అచ్చట గల డిమాండు విలువకు సరిపడా ఆదాయము పొందవలసిన అవసరము నగరపాలక సంస్థకు ఎంతైనా గలదు.

కావున అందుబాటులో గల సదరు 4 స్థలములలో 3 అత్యాధునిక టవర్స్ మరియు కమ్యూనిటి కన్‌స్ట్రక్షన్స్ అయిన పార్కు-కం-ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్, ఫుడ్ కోర్టు మరియు యితర ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణములను ప్రజల సెంటిమెంట్సు మరియు ఆక్యుపెన్సీని కూడా దృష్టిలో పెట్టుకొని సాయిల్ టెస్టింగ్ ప్రకారము ఎంత వరకు ఎన్ని ఫ్లోర్లను నిర్మించవచ్చుననే రిపోర్టులపై ఆధారపడి, ప్రస్తుతము సదరు కాంప్లెక్సులలో మరియు మార్కెట్‌లలో వ్యాపారము చేసుకొనుచున్న వారి హక్కులకు భంగము వాటిల్లకుండా మరియు పై నాలుగు నిర్మాణములను కలుపుచూ అప్-బ్రిడ్జిలతో, కోస్తా జిల్లాలలోనే పేరు ప్రఖ్యాతలు గల టవర్సును పి.పి.పి. విధానములో నిర్మించుటకుగాను అనుమతి కొరుచూ కార్పోరేషను వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-44842/05)

(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.449, తేది:25-11-2006 నందు వాయిదా వేయడమైనది).

**6/455-** విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడులో గల జిల్లా పరిషత్ స్కూలులో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి కె.ఉషారాణి గారు తమ కుటుంబము విజయవాడలో నివసిస్తున్నారనియు తమ ఆరోగ్య రీత్యా విజయవాడలో చికిత్స చేసుకొనవలసి యున్నందున తమను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్కూలునకు బదిలీ చేయవలసినదిగా చేసుకొన్న దరఖాస్తుపై ప్రభుత్వము వారు మెమో నెం.**11758/కె2/2003-2,** తేది: **7-3-2006** ద్వారా మన కార్పొరేషన్ వారి ఆమోదముతో ఖాళీల వివరములను వెంటనే పంపవలెనని కోరియున్నారు.

మన కార్పొరేషన్ స్కూలులో ప్రస్తుతము **179** సెకండరీ గ్రేడ్ టీచరుల పోస్టులు ఖాళీగా వున్నవి. ఇందులో **162** పోస్టుల కొరకు **110** దరఖాస్తులను కార్పోరేషన్ వారి తీర్మానముతో ప్రభుత్వమునకు సిఫార్సు చేయటమైనది. అదనముగా యీ తరువాత **52** పోస్టుల ఖాళీలను డి.ఎస్సీ-**06** కొరకు సిఫార్సు చేయడమైనది.

ప్రభుత్వము వారు మెమోలో కోరిన విధముగా మిగిలిన **17** ఖాళీలలో శ్రీమతి కె.ఉషారాణి గారి దరఖాస్తును ప్రభుత్వమునకు సిఫార్సు చేయవచ్చును.

కావున సదరు టీచరు గారి బదిలీ దరఖాస్తుపై తగు నిర్ణయము చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె**3-35968/03**).

**7/456-** విజయవాడ నగరపాలక సంస్థ **45**వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి గారు ది.**16-3-06**న గల తమ లేఖలో తన డివిజన్‌లో లైబ్రరీని నిర్మించుటకుగాను మధురా నగర్‌లో **200** చ.గ.లు స్థలమును ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు. అదే విధముగా ఛైర్మన్, జిల్లా గ్రంధాలయ సంస్థ, కృష్ణా జిల్లా వారు ది.**24-3-04**న గల తమ లేఖలో మధురానగర్‌లో లైబ్రరీ నిర్మాణమునకుగాను ఒక స్థలమును ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు. మరియు ప్రెసిడెంట్, రైల్వే కాలనీ వెల్ఫేర్ కమిటీ వారు కూడా మధురానగర్ ప్రాంతములో లైబ్రరీ నిర్మాణము చేయవలసినదిగా ది.**24-9-2006**న గల తమ లేఖలో కోరియున్నందున **45**వ డివిజన్ నందలి ఎల్.పి. నెం.**29/83** నందు నగరపాలక సంస్థ వారిచే యిప్పటికే నిర్మాణము చేయబడిన గ్రౌండ్ ఫ్లోర్ షాపింగ్ కాంప్లెక్స్‌నకు తూర్పున **15'-0''** x **27'-0''** కొలతలతో **405** చ.అడుగులు లేక **45** చ.గ.లు గల ఖాళీ స్థలమును సదరు లైబ్రరీ నిర్మాణము చేయుటకుగాను కేటాయించు విషయములో నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.సి**1-23083/2006**).

**8/457-** విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక ఖాళీ స్థలములు నిరుపయోగముగా వుండి, వాటిపై ఏ విధమైన ఆదాయము రాకపోవుటయే గాక కొంత మేర ఆక్రమణలు జరుగుటకు అవకాశము కూడా కలదనియూ,

అందుపై సదరు ఖాళీ స్థలములు అతి విలువైనవి అయి వుండి, వాటిపై ఏ విధమైన ఆదాయము

రాకపోవుటచే సదరు స్థలములలో కొన్నింటిని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకొనుటకుగాను అందు వివిధ రకములైన ఆదాయ వనరులు ఇచ్చు నిర్మాణములు చేపట్టవలసిన అవసరము ఎంతైనా కలదనియూ,

కావున సదరు స్థలములను పై విధముగా అభివృద్ధిచేయు క్రమములో ప్రస్తుతము కార్పొరేషన్ వారి ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వముచే ప్రోత్సహించబడుచున్న ప్రవేటు సంస్థల భాగస్వామ్యముతో PPP విధానములో (పబ్లిక్- ప్రైవేట్ పార్ట్‌నర్ షిప్) అత్యాధునిక షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లు, రెసిడెన్సియల్ అపార్ట్‌మెంట్లు, అప్ మార్కెట్స్ మొదలగు నిర్మాణములు చేపట్టి కార్పొరేషన్‌కు ఆదాయ వనరులు వచ్చుటకు హైదరాబాద్ మరియు విశాఖ నగరములలో PPP విధానములో చేపట్టిన చర్యలను స్ఫూర్తిగా తీసుకొని ఇచ్చుట కూడా తగిన చర్యలు తీసుకొనబడుచున్నవనియూ,

అందుకుగాను బృంధావన కాలనీ ఆఫీసర్స్ క్వార్టర్స్ 'ఎ' బ్లాకు నందు గల **1532** చ॥ గజముల స్థలము ప్రస్తుతము నిరుపయోగముగా వుండి ఏ విధమైన ఆదాయము రాక నివాసయోగ్యముగా లేక పోవుట వలన సదరు క్వార్టర్స్ యందు రెసిడెన్షియల్ అపార్టుమెంటును నిర్మించి బిల్డ్ మరియు షేర్ PPP విధానములో క్వార్టర్స్ నిర్మించుటకు తదుపరి చర్యలకుగాను ఈ క్రింది అధికారులతో PPP కమిటీ ఏర్పాటు చేయుట జరిగినది.

**1)** కమీషనర్ .. కమిటీ ఛైర్మన్; **2)** చీఫ్ ఇంజనీర్ ..మెంబర్; **3)** ఎడిషనల్ కమీషనర్(ఆర్)..మెంబర్;
**4)** సిటీ ప్లానరు .. మెంబర్ **5)** ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ .. మెంబర్

అందుపై వివిధ ప్రభుత్వ సంస్థలకు మరియు వివిధ జిల్లాల అడ్మినిస్ట్రేషన్స్‌కు కన్సల్‌టెంటుగా వ్యవహరిస్తున్న APITCO (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ టెక్నికల్ కన్సల్‌టెన్సీ ఆర్గనైజేషన్) హైదరాబాద్ వారికి కన్సల్‌టెన్సీ బాధ్యతలను అప్పగించుట జరిగినదనియూ, తదుపరి ది.**24-4-2006**న ఆసక్తి గల బిడ్డర్స్ నుండి EOI (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్) ను కోరుచూ పత్రికా ప్రకటన ఇచ్చుట జరిగియున్నది.

సదరు EOI పత్రికా ప్రకటనకు స్పందనగా అప్లికేషన్ ఒక్కింటికి రూ.**2,000/-**లు చొప్పున **20** మంది బిడ్డర్స్ బిడ్ అప్లికేషన్స్ కొనుగోలు చేసినారనియూ,

తదుపరి పూర్తి చేసిన అప్లికేషన్స్ ఆఫీసుకు సమర్పించుటకు నిర్ణీత గడువైన ది.**10-05-2006** లోపల **18** మంది బిడ్డర్స్ అప్లికేషన్స్ దాఖలు చేసినారనియూ,

అందుపై సదరు **18** మంది బిడ్ అప్లికేషన్‌లను ది.**10-05-2006**న పి.పి.పి కమిటీ సమక్షములో తెరచి, పరిశీలన జరిపి షార్ట్ లిస్టు తయారు చేయుటకై APITCO కన్సల్‌టెన్సీ, హైదరాబాద్ వారకి రిఫర్ చేయుట జరిగినదనియూ, అందుపై APITCO కన్సల్‌టెంట్స్ వివిధ అంశములను పరిశీలించి సమర్పించిన షార్ట్ లిస్టెడ్ బిడ్స్ వివరములను ది.**21-06-2006**న జరిగిన కమిటీ మీటింగ్ నందు వుంచి సదరు షార్ట్ లిస్టెడ్ ప్రక్రియలో సెల్టైన **12** మంది బిడ్డర్స్‌ను ఒక్కొక్కరు రూ.**10,000/-**లు చెల్లించి RFP (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) డాక్యుమెంట్స్ కొనుగోలుచేసి బిడ్స్ దాఖలు చేయవలసినదిగా కోరడమైనదనియూ,

అందుపై ఒక్కొక్క RFP డాక్యుమెంట్‌కు రూ.**10,000/-**లు చెల్లించి **8** మంది బిడ్డర్స్ పాల్గొని యున్నారు.

అందుపై ది.**24-5-2006**న సదరు **8** మంది బిడ్డర్స్‌తో ప్రీబిడ్ మీటింగ్ ఏర్పాటు చేయుట జరిగినది, తదుపరి ఒక్కొక్క బిడ్డర్ రూ.**25,000/-**లు అప్రైజల్ ఫీజుగా చెల్లించుచూ, తమ తమ కంపెనీల తరపున **1)** టెక్నికల్ ప్రపోజల్, **2)** బిజినెస్ ప్రపోజల్, **3)** ఫైనాన్సియల్ ప్రప్రోజల్స్ గల సీల్డ్ కవర్లు ఈ క్రింది **4**గురు దాఖలు చేసినారు :

**1)** యస్.వి.సి. కన్‌స్ట్రక్షన్స్, హైదరాబాద్; **2)** అంబికా గ్రూప్, ఏలూరు
**3)** రామ్‌కో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, హైదరాబాద్; **4)** వినాయ్‌గర్ ప్రమోటర్స్, విశాఖపట్నం

అందుపై ది.**08-08-2006** న జరిగిన కమిటీ మీటింగ్ నందు సదరు బిడ్డర్స్ సమర్పించిన కవర్-**1**(టెక్నికల్ ప్రప్రోజల్)ను బిడ్డర్స్ సమక్షమున ఓపెన్‌చేసి, వారు సమర్పించిన ప్రజెంటేషన్స్‌ను పరిశీలించి ఎపిట్కో వారి సహకారముతో షార్ట్ లిస్టెడ్ చేయగా, శ్రీ అంబికా గ్రూపు వారు సదరు ఇవల్యూషన్ రిపోర్టు నందు తగు అనుభవము ఉన్నట్లు చూపనందున, వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించుట జరిగినది.

తదుపరి ది.**26-8-06**న జరిగిన కమిటీ మీటింగ్‌లో ఇవల్యూషన్ రిపోర్టులో పాసైన ముగ్గురు బిడ్డర్స్ యొక్క కవర్-**2** (బిజినెస్ ప్రప్రోజల్స్)ను బిడ్డర్స్ సమక్షములో ఓపెన్ చేయుట జరిగినదనియూ,

తదుపరి ఆ బిజినెస్ ప్రపోజల్స్‌ను ఎపిట్కో సహకారముతో పరిశీలించి ఎవల్యూషన్ రిపోర్టు తయారు చేయగా, సదరు ఎవల్యూషన్ రిపోర్టులో మెస్సర్స్ ఎస్.వి.ఇ.సి. కన్‌స్ట్రక్షన్స్, హైదరాబాద్ వారు బిల్డింగ్ రూల్స్

అనుసరించుటలో ఫెయిలైనందున వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించుట జరిగినది. సదరు ఎవల్యూషన్ రిపోర్టులో పాసైన **1**) మెస్సర్స్ రాంకో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ మరియు **2**) వినాయ్‌గర్ ప్రమోటర్స్ వారిని ఫైనల్ బిడ్ మీటింగ్‌యైన కవర్-**3** ఓపెనింగ్‌కు ఆహ్వానించుట జరిగినది.

అందుపై ది.**07-09-06**న జరిగిన ఫైనల్ బిడ్ కమిటీ మీటింగ్ నందు సదరు కవర్-**3** (ఫైనాన్సియల్ ప్రపోజల్) పై ఇరువురి బిడ్డర్స్ సమక్షములో ఓపెన్ చేసి, సదరు ప్రపోజల్స్‌ను ఎపిటిక్కో వారితో కలసి పరిశీలించుట జరిగినది. దానిపై ఎపిటిక్కో వారు ఇచ్చిన ఇవల్యూషన్ రిపోర్టు ప్రకారము మెస్సర్స్ రాంకో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వారు **47%** బిల్టప్ ఏరియా షేర్ మాత్రమే కార్పొరేషన్ వారికి ఇచ్చుటకు ఆఫర్‌చేసి, ఫైనాన్షియల్ ప్రపోజల్స్ సరిగా సమర్పించనందున వారిని బిడ్ ప్రాసెస్ నుండి తొలగించటమైనది.

మరియు మెస్సర్స్ వినాయ్‌గర్ ప్రమోటర్, విశాఖపట్నం వారు రూ.**3.00** కోట్లు ఖర్చుతో సదరు అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ను **12** నెలల్లో పూర్తి చేసెదమనియూ మరియు **48.88%** బిల్టప్ ఏరియా షేర్‌ను కార్పొరేషన్‌కు ఇచ్చుటకు అంగీకరించియున్నారు. అందువలన కార్పొరేషన్‌కు **17,597** చ॥ అడుగుల బిల్టప్ ఏరియా గల పూర్తి స్థాయి అత్యాధునిక **3** బెడ్ రూమ్ అపార్టుమెంట్లు .. **10** నెంబర్లు; మరియు **2** బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్స్ .. **2** నెంబర్లు వచ్చును. వానిని నగరపాలక సంస్థ యొక్క ఆఫీసర్స్ క్వార్టర్స్‌గా ఉపయోగించుకొనవచ్చును. లేదా సదరు అపార్టుమెంట్లు అద్దెకిచ్చినచో నెలకు రూ.**1,00,000/-**ల చొప్పున అద్దె రాగలదు. సదరు ఏరియాలో వున్న డిమాండు ప్రకారము **3** బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్ (**1600** చ॥ అ॥) ఒక్కొంటికి **35 - 40** లక్షల రూపాయలు మరియు **2** బెడ్ రూమ్ అపార్టుమెంట్ (**800** చ॥ అ॥) ఒక్కొంటికి **25-30** లక్షలు రూపాయలు వరకు రేటు రాగలదు. వెరశి వీటి అమ్మకపు విలువ రూ.**4** నుండి **4.50** కోట్ల రూపాయలుగా కలదు.

కావున సదరు మెస్సర్స్ వినాయ్‌గర్ ప్రమోటర్స్ బిల్డర్స్, విశాఖపట్నం వారు టెక్నికల్ బిజినెస్ ప్రపోజల్స్ ఇవల్యూషన్ రిపోర్టులలో పాసై ఫైనలుగా హైయస్ట్ ఫైనాన్షియల్ బిడ్డర్‌గా వచ్చినందున, బృంధావన్ కాలనీలో ప్రతిపాదిత రెసిడెన్షియల్ కాంప్లెక్స్ ప్రాజెక్టును బిల్ట్ మరియు షేర్ పిపిపి పద్ధతిలో నిర్మాణము చేయుటకుగాను వారికి లెటర్ ఆఫ్ అవార్డు ఇచ్చుటకు ప్రభుత్వము వారిని కోరుటకు అంగీకరించు విషయములో తగు నిర్ణయము కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

అందుపై ది.**06-10-2006**న జరిగిన సమావేశములో సి.ఆర్.నెం.**286** నందు ఆఫీసు సూచన ఆమోదించుటకు ప్రతిపాదించగా, సదరు అంశముపై చర్చకు తీసుకొని శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ డివిజన్ మెంబర్ గారు ఆఫీసు వారి ప్రతిపాదనను తిరస్కరిస్తూ సవరణ పెట్టగా, సవరణ తీర్మానము ఆమోదించబడినది.

కావున ఆఫీసు అంశమును పునః పరిశీలన కొరకు కార్పొరేషన్ వారి ముందు వుంచడమైనది.

**(ఆర్.సి.జి2-44842/05-(1).**

**9/458-** నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, మెడికల్ కాలేజి ఎదురు విజయవాడ వారి ది.**18-7-2006**వ తేదీన గల అర్జీ నందు ఎల్.పి. నెం.**42/80**లో గల **25** సెంట్లు ఓపెన్ ప్లేస్‌ను ''ధ్యాన మందిరము'' లేక ''మెడిటేషన్ హాల్'' నిర్మాణమునకు మరియు **5** సెంట్లు ఓపెన్ ప్లేస్‌ను ''జిమ్-కం-ఇండోర్ షటిల్ కోర్టు'' కు యివ్వవలసినదిగా కోరియున్నారు.

ది.**20-8-2006**న గల ఆఫీసు వారి లేఖ ప్రకారము సదరు అసోసియేషన్ నందు గల సభ్యులందరితో సంతకములతోనూ అనగా ఆ లే-అవుట్ నందు గల ప్లాటు యజమానులతో మరియు ధ్యాన మందిరమునకు రూ.**6,05,000/-**లు, జిమ్-కం-ఇండోర్ స్టేడియంనకు రూ.**4,99,400/-**లకు అంచనాలను తయారు చేయించి నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఈ కార్యాలయమునకు సమర్పించియున్నారు.

గవర్నమెంటు వారు జి.ఓ.యం.ఎస్.నెం.**72**, యం.ఏ., ది.**20-2-2002**న గల ఉత్తర్వులలో లే-అవుట్లలో గల రిజర్వుడు ఓపెన స్థలములను పార్కులకు, ప్లే గ్రౌండ్స్, కమ్యూనిటీ స్ట్రక్చర్స్, అర్బన్ ఫారెస్ట్రీ మరియు ఆ విధమైన ఇకో కన్జర్వేషన్ ప్రోగ్రామ్‌లకు తప్ప యితరములకు ఉపయోగించకూడదని ఆదేశములు జారీచేసియున్నారు.

నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ఎల్.పి. నెం.**42/80**లో గల ఓపెన్ ప్లేస్ సుమారు ఒక ఎకరములో దక్షిణము వైపు **25** సెంట్లను మాత్రమే ధ్యాన మందిరము మరియు జిమ్-కం-ఇండోర్ స్టేడియం నిర్మించుటకు గవర్నమెంటు వారి ఉత్తర్వులలో పేర్కొన్న కమ్యూనిటీ స్ట్రక్చర్సు క్రిందకు

వస్తుంది కనుక వారికి ఈ క్రింద నియమ నిబంధనలకు లోబడి యిచ్చుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

1) నగరపాలక సంస్థ సదరు భవన నిర్మాణమునకు కేటాయించిన స్థలము పైన, ప్రతిపాదిత కట్టడములపైన పూర్తి హక్కులు కలిగియుండును.
2) సదరు స్థలమును గానీ, కట్టడమును గానీ ఎవరికి వెల్ఫేర్ అసోసియేషన్ వారు లీజుకు యివ్వరాదు.
3) సదరు కట్టడములను నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగము వారి పర్యవేక్షణలో నిర్మించవలయును.
4) సదరు అభివృద్ధి కమిటీ నందు గౌ॥ మేయరు, కమీషనర్ మరియు వార్డు కార్పొరేటర్ గార్లు మెంబర్లుగా ఉండవలయును.
5) ప్రతి సంవత్సరము ఆడిట్ కాబడిన అక్కౌంట్స్‌లను నగరపాలక సంస్థకు సమర్పించవలెను.
6) లే-అవుట్ రిజర్వు స్థలము నందు పర్యావరణ నిమిత్తము ప్రతిపాదిత సామాజిక నిర్మాణములకు చుట్టూ మరియూ మిగిలిన ఓపెన్ స్పేస్ నందు అసోసియేషన్ వారు మొక్కలు పెంచవలయును.
7) పై అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ సదరు స్థలముపై గానీ, నిర్మాణముపై గానీ నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్కి ఏ విధమైన యాజమాన్యపు హక్కులు సంక్రమించవు.

(ఆర్.సి.జి7-48365/2006).

**10/459-** కె.ఎల్.రావు నగర్ 7వ లైను నందు నివశించుచున్న శ్రీమతి కె.సత్యవతి తదితరులు తాము గత 30 సం.ముల నుండి పూరిళ్ళు, రేకుల షెడ్లు నిర్మించుకొని నివశిస్తున్నామనియూ నామ మాత్రపు రుసుము చెల్లింపుపై తమకు పట్టాలు యిప్పించవలసినదిగా కోరియున్నారు.

అందుపై సర్వే రికార్డును పరిశీలించగా సదరు స్థలము విధ్యాధరపురం గ్రామ ఆర్.ఎస్. నెం.162/2 పార్టు మరియు 164/1 పార్టు అయి 1964లో డిటైల్డు సర్వే ప్రకారము రెవిన్యూ వార్డు నెం.13, బ్లాకు నెం.22, ఎన్.టి.ఎస్. నెం.లు 9 మరియు 10గా నమోదు అయి వున్నవి. ఈ 7వ లైను స్థలము గతములో ఎసి.11.19 సెంట్లు భూమికి ఎల్.పి. నెం.118/66 గా లే-అవుట్ కాబడి యిళ్ళ పట్టాలు మంజూరు చేయబడినదానిలో భాగమైయుండి, లే-అవుట్‌లో కొంత భాగము 38 మంది ఆక్రమణదారులు గత 30 సం.ముల నుండి నివశించుచున్నట్లుగా సర్వే యందు తెలిసినది. (జాబితా జతపరచబడినది). మునిసిపల్ స్థలము యందు నివశించు వారికి పట్టాలు యిచ్చు విషయము నందు మార్కెట్ రేటు యివ్వవలసినదిగా ఆదేశించిన కమీషనర్ గారి ఆదేశము చదవడమైనది.

సదరు జాబితా నందు చూపబడిన ఆక్రమణదారుల స్థలమును ప్రస్తుత బేసిక్ విలువ రూ.3400/-లు చదరపు గజమునకు ఒక్కింటికి చొప్పున చెల్లింపుపై వారు ఆక్రమించిన స్థలములను రెగ్యులరైజ్‌చేసి వారికి పట్టాలు రిజిష్టరు చేయు విషయమై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-61771/2006).

11/460- శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసీ, 45వ వార్డు మెంబరు గారు విజయవాడ నగరపాలక సంస్థ వారి జిమ్స్ నందు జిమ్ పరికరములు తక్కువుగా ఉన్నందున చాలా మంది ప్రైయివేటు జిమ్‌లకు వెళ్ళు చున్నారని, సంబంధిత పరికరములు ఎక్కువగా ఉన్నట్లయితే కార్పోరేషన్ జిమ్‌లకు అధికముగా వినియోగించుట వలన ఆదాయం కూడా ఎక్కువగా వచ్చునని తెల్పుచూ మరియు కార్పోరేషన్ నందు పని చేయుచున్న వివిధ కోచ్‌ల యొక్క వేతనములు స్వీపరులు కన్నా చాలా తక్కువుగా ఉన్నందున సదరు వేతనములను పెంచవలసినదిగా కోరగా, కౌన్సిల్ వారి తీర్మానం నెం.258, తేది.30.08.2006 నందు ఆఫీసు వారి రిమార్కులను కోరుతూ తీర్మానించడమైనది.

పై తీర్మానము ననుసరించి ఆఫీసు వారి రిమార్కులను కమిషనరు గారికి సమర్పించగా, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) ఆధ్వర్యములో శిక్షణ పొంది, సర్టిఫికెట్ పొందిన కోచ్‌లకు వేతనము నెలకు రూ.4,000/-లు, ఇతర కోచ్‌లకు రూ.3,000/-లు చెల్లించుచున్నట్లు తెలియచేసియున్నారు. ప్రస్తుతము నగరపాలక సంస్థ యందు పని చేయుచున్న కోచ్‌లకు నెలకు రూ.2,500/-లు లేదా రోజుకు రూ.70/-లు చెల్లించుచున్నాము.

సదరు విషయముపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) వారి వేతనాల ప్రకారం మన కోచ్‌లకు కూడా చెల్లించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.డి.యస్.65048 / 06)

12/461– విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వ్యాధులు ప్రభలకుండా నియంత్రించుటకుగాను, ఓపెన్ డెఫికేషన్ నియంత్రించుటకుగానూ, విస్తృతముగా కమ్యూనిటీ టాయిలెట్స్ B.O.T. (Built Operate Transfer) ప్రాతిపదికపై నిర్మాణము గావించుటకుగాను సీల్డు టెండర్లు పిలువగా, 1. మెసర్స్: సువిధ శానిటేషన్, హైదరాబాద్; 2. ఓమ్ సాయి స్కాట్‌లాండ్ సెక్యూరిటీ హెల్త్ అండ్ శానిటేషన్ సర్వీసెస్, తిరుపతి; 3. మెస్సర్స్: ఎవర్‌గ్రీన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, హైదరాబాద్; 4. మెస్సర్స్: శానిటేషన్ కన్సల్‌టెన్సీ సర్వీసెస్, హైదరాబాద్; 5. మెస్సర్స్: టాయ్‌లెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ; 6. మెస్సర్స్: అఖిల భారతీయ పర్యావరణ్ అవమ్ గ్రామీన్ వికాస్ సంస్థాన్, న్యూ ఢిల్లీ వారు పాల్గొనియున్నారు. అందులో మెస్సర్స్: టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ వారు మరియు మెస్సర్స్: అఖిల భారతీయ పర్యావరణ్ అవమ్ గ్రామీన్ వికాస్ సంస్థాన్, న్యూ ఢిల్లీ వారు టెక్నికల్ బిడ్ నందు క్వాలిఫై అయినారు. తదుపరి ఫైనాన్సియల్ బిడ్ ఓపెన్ చేయగా, ఈ క్రింది తెలిపిన విధముగా వారు B.O.T. పిరియడ్ కోట్ చేసియున్నారు.

| క్రమ సంఖ్య | టాయిలెట్స్ నిర్మాణ ప్రదేశము | అఖిల భారతీయ పర్యావరణ్ అవమ్ గ్రామీణ వికాస్ సంస్థాన్ వారు కోట్ చేసిన B.O.T. పిరియడ్ | మెస్సర్స్: టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కోట్ చేసిన B.O.T. పిరియడ్ |
|---|---|---|---|
| 1. | గణేష్ టెంపుల్ వద్ద, కెనాల్ రోడ్డు | 4 సంవత్సరములు 2 నెలలు | 14 సంవత్సరములు |
| 2. | వెటర్నరీ హాస్పిటల్ బ్రిడ్జి, ఎన్.హెచ్.–5 వద్ద | 4 సంవత్సరములు 2 నెలలు | 24 సంవత్సరములు |
| 3 | బెంజి సర్కిల్ వద్ద | 4 సంవత్సరములు 2 నెలలు | 14 సంవత్సరములు |
| 4 | కూర్మయ్య వంతెన వద్ద, సాంబమూర్తి రోడ్డు. | 14 సంవత్సరములు 4 నెలలు | 27 సంవత్సరములు |
| 5 | గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్, ముత్యాలంపాడు వద్ద | 9 సంవత్సరముల 2 నెలలు | 27 సంవత్సరములు |

పై బిడ్డర్స్‌లో B.O.T. పిరియడ్ కోట్‌చేసిన, మెస్సర్స్: అఖిల భారత పర్యావరణ్ అవమ్ గ్రామీణ వికాస్ సంస్థాన్, న్యూ ఢిల్లీ వారికి పై ప్రదేశములలో మోడరన్ టాయిలెట్స్ నిర్మాణమునకు B.O.T. ప్రాతిపదికన ఈ క్రింది ముఖ్య షరతులు మరియు కండీషన్స్‌తో అనుమతి ఇవ్వడమైనది :

1. పార్టీ 75 శాతము టాయిలెట్స్ బయటి గోడలు ఎడ్వర్‌టైజ్‌మెంట్‌నకు ఉపయోగించుకొనుటకునూ, 25 శాతము కార్పొరేషన్ వారికి కేటాయించుటకునూ,

2. పార్టీ ఈ క్రింది తెల్పిన యూజర్ ఛార్జీలు వసూలు చేసుకొనుటకు :
   ఎ) యూరినల్స్ ఉపయోగించినందులకు రూ.0.50
   బి) టాయిలెట్స్ ఉపయోగించినందులకు రూ.2.00
   సి) స్నానమునకు ఉపయోగించినందులకు రూ.5.00

3. కరెంటు, నీటి ఛార్జీలు, డ్రైనేజి ఛార్జీలు మరియు ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఛార్జీలు పార్టీ చెల్లించుకొనవలెను.

కావున, పై విషయమును కౌన్సిల్ వారి సమాచారము కొరకు కౌన్సిల్ వారి ముందుంచుచూ రికార్డు చేయుటకు ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.2–31538/2006).

**13/462 –** మెస్సర్స్: టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్, న్యూ ఢిల్లీ వారికి మోడరన్ టాయిలెట్స్ B.O.T. ప్రాతిపదికన పబ్లిక్ కమ్యూనిటీ టాయిలెట్స్, హైదరాబాద్, విశాఖపట్నం నగరములందు నిర్వహించుచున్న అనుభవము కలదు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా నియంత్రించుటకుగాను, ఓపెన్ డెఫికేషన్ నియంత్రించుటకుగానూ, విస్తృతముగా కమ్యూనిటీ టాయిలెట్స్ B.O.T. (Built Operate Transfer) ప్రాతిపదికపై నిర్మాణము గావించుటకుగాను మెస్సర్స్: టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఈ క్రింది 5 ప్రదేశములలో మోడరన్ టాయిలెట్స్ నిర్మాణమునకు అనుమతించడమైనది.

1. కాళేశ్వర రావు మార్కెట్టు – వస్త్రలత దగ్గర.
2. ఎన్.టి.ఆర్. విగ్రహము దగ్గర – మహాత్మా గాంధీ రోడ్డు
3. బీసెంట్ రోడ్డు మార్కెట్టు – వి.యం.సి. కాంప్లెక్స్ ఎదురుగా
4. మహాత్మా గాంధీ రోడ్డు – ఆటోనగర్ రోడ్డు మలుపు వద్ద
5. రాజగోపాలాచారి రోడ్డు – ఎల్.ఐ.సి. ఆఫీసు దగ్గర.

మెస్సర్స్: టాయిలెట్స్ అండ్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ వారికి మోడరన్ టాయిలెట్స్ నిర్మాణము నకు B.O.T. ప్రాతిపదికపై ఈ క్రింది ముఖ్య షరతులు మరియు కండీషన్‌లతో అనుమతి యివ్వడమైనది:

1. బి.ఓ.టి. పిరియడ్ 10 సంవత్సరములు.

2. పార్టీ ఈ క్రింది తెలిపిన యూజర్ ఛార్జీలు మాత్రమే వసూలు చేసుకొనవచ్చును.
   ఎ) యూరినల్స్ ఉపయోగించినందులకు రూ.0.50
   బి) టాయిలెట్స్ ఉపయోగించినందులకు రూ.2.00
   సి) స్నానమునకు ఉపయోగించినందులకు రూ.5.00

3. పార్టీ 75 శాతము టాయిలెట్స్ బయటి గోడలు ఎడ్వర్‌టైజ్‌మెంట్‌నకు ఉపయోగించుకొనుటకునూ, 25 శాతము కార్పొరేషన్ వారికి కేటాయించుటకునూ,

4. కరెంటు, నీటి ఛార్జీలు, డ్రైనేజి ఛార్జీలు మరియు ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఛార్జీలు పార్టీ చెల్లించుకొనుటకు.

కావున, పై విషయమును కౌన్సిల్ వారి సమాచారము కొరకు కౌన్సిల్ వారి ముందుంచుచూ రికార్డు చేయుటకు ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.2-68621/2006).

**14/463-** 14వ డివిజన్ నందలి శ్రీ సాయి పబ్లిక్ స్కూలు నుండి మున్సిపల్ లిమిట్స్ వరకు గల ఏరియాలలో ఇంటి ప్లానులు మంజూరు చేయగోరుచున్న శ్రీ యు.బహదూర్, 14వ డివిజన్ కార్పొరేటర్ గారి ప్రతిపాదనపై, ఆఫీసు రిమార్కులు కోరుచున్న కౌన్సిల్ వారి తీర్మానము నెం.220, తేది: 30-8-2006ను చదవడమైనది.

అందుపై సదరు ఏరియా జి.ఓ.యం.యస్.నెం.958, తేది: 16-12-69లో ఆమోదించబడి ప్రస్తుతము అమలులో ఉన్న మాస్టరు ప్లాను ప్రకారము Agricultural usage గా నమోదై ఉన్నది. ఉడా వారి రివైజ్డ్ మాస్టరు ప్లాను ప్రపోజల్స్ ప్రకారము సదరు ఏరియా Residential usage గా నమోదై యుండి ఆమోదము కొరకై ప్రభుత్వము వారికి పంపుట జరిగినదని తెలిసియున్నది. సదరు రివైజ్డ్ మాస్టరు ప్లానుకు ప్రభుత్వము వారి నుండి అనుమతి వచ్చిన తదుపరి కార్పొరేటర్ గారి ప్రతిపాదన మేరకు ఇంటి ప్లానులు మంజూరుచేయు విషయము అప్పటికి అమలులోకి వచ్చు రూల్సు మరియు రెగ్యులేషన్స్ ప్రకారము మంజూరు చేయబడునని కౌన్సిల్ వారికి తెలియపరచుచున్న ఆఫీసు సూచన చదవటమైనది.
(ఆర్.సి.జి2-64634/2006).

**15/464-** పెరుగుతున్న విజయవాడ నగర పరిస్థితులకు మరియు గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనలను దృష్టిలో పెట్టుకొని శాటిలైట్ టౌన్ షిప్పులు, డంపింగ్ యార్డులు మరియు కార్పొరేషన్ కార్యాలయాల నిమిత్తం విజయవాడ చుట్టు ప్రక్కల కనీసం 1000 ఎకరాల స్థలాన్ని సేకరించుటకు అవసరమైన చర్యలు తీసుకొనవలసిదిగా 49వ డివిజన్ కార్పొరేటర్ గారైన శ్రీ దోనేపూడి శంకర్ గారి ప్రతిపాదనపై, ఆఫీసు రిమార్కులు కోరుచూయున్న కౌన్సిల్ వారి తీర్మానము నెం.172, తేది: 31-7-2006ను చదవడమైనది.

అందుపై నగరము చుట్టు ప్రక్కల టౌన్ షిప్పుల ఏర్పాటు చేయు ప్రతిపాదనలు వి.జి.టి.యం., ఉడా వారిచే సాధారణంగా చేపట్టబడుననియూ మరియు 1000 ఎకరాలు కొనుగోలు చేయుటకుగాను

కావలసిన ఆర్థిక సామర్థ్యము ప్రస్తుతము నగరపాలక సంస్థకు లేదనియూ, కావున వి.జి.టి.యం. ఉడా వారిని నగర పరిసర ప్రాంతములో టౌన్‌షిప్పులు ఏర్పాటు మరియు ఇతర ప్రజా సదుపాయములకు ఏర్పాటు చేయుటకుగాను తగినంత భూమిని సేకరించవలసినదిగా కోరవచ్చునెడి ఆఫీసు సూచనతో, కార్పొరేషన్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి2-64634/2006).

16/465- కార్పొరేషన్ ఏర్పడక మునుపు నిర్మించుకొన్న గృహాల స్థానములో క్రొత్తగా ఇండ్లు నిర్మించుకోవాలంటే, 10% లేఅవుట్ కాస్ట్ కట్టవలసినదిగా వున్న ఆఫీసు విధానమును రద్దుపరవవలసినదిగా కోరుచూయున్న శ్రీ మునీర్ అహ్మద్, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదనపై ఆఫీసు రిమార్కులు కోరుచున్న కౌన్సిల్ వారి తీర్మానము నెం.251, తేది: 3-8-2006ను చదవడమైనది. అందుపై నగరములో పబ్లిక్ ఓపెన్ స్పేస్ లేనటువంటి అనధికార లే-అవుట్ ఏరియాలలో నిర్మించబడుచున్న క్రొత్త మరియు పునర్‌నిర్మాణము చేయబడుచున్న భవనములకు 10% ఓపెన్ స్పేస్ ఛార్జీలు వసూలు చేయుట జరుగుచున్నది. సదరు ఏరియాలో జరుగు అభివృద్ధి పనులకు మరియు మెరుగైన సదపాయములు కలిగించుటకు సదరు వసూలు చేయబడిన ఛార్జీలను వినియోగించుట జరుగుచున్నదనియూ, కావున కో-ఆప్టెడ్ మెంబర్ గారు కోరిన విధముగా సదరు ఛార్జీలు వసూలు చేయు విధానమును రద్దుపరచుటకు వీలు పడదని తెలియచేయుచున్న ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి2-64634/06).

17/466- శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన నందు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రిజిస్టరు కాని గృహములకు ఇంటి పన్ను పేరు మార్చుట లేదనియూ విజయవాడ నగరములో చాలా మంది గృహ యజమానులకు రిజిస్ట్రేషన్ సౌకర్యము లేనందున సదరు గృహ యజమానులు ఆర్థిక ఇబ్బందులు వచ్చినప్పుడు వారి గృహములను రూ.100/- స్టాంపు పేపరుపై వ్రాయించి అమ్మకాలు కొనుగోలు జరుపుట జరుగుచున్నందున కొనుగోలుదారు పేరు మీద ఇంటి పన్ను మార్చే విధముగా కౌన్సిల్‌లో ప్రతిపాదన చేయవలసినదిగా ప్రతిపాదించగా, కౌన్సిలు వారి తీర్మానము నెం.314, ది.09-10-2006 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించినారు.

అందుపై కమీషనరు మరియు డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారి సర్క్యులర్ Roc.No.9930/2006-E1, తేది.26-06-2006 నందు విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంటు వారి ఎలర్ట్ నోటు నెం. 25 (3079/V&E)D1/2005), తేది.27-03-2006 నందు అన్ రిజిష్టరు సేల్ డాక్యుమెంట్సు మీద ఆస్థి పన్ను పేరు మార్పు చేయుట వలన స్టాంపు డ్యూటీ రెవెన్యూపై ప్రభుత్వమునకు నష్టము వాటిల్లుచున్నందున అన్ రిజిష్టర్ సేల్ డాక్యుమెంట్సుపై ఆస్థి పన్ను పేరు మార్పు చేయుట కాని, నిర్మాణమునకు అనుమతించుట కాని చేయరాదని అందరూ మునిసిపల్ కమీషనరులను ఆదేశించియున్నారు.

కావున, సదరు విషయమును కౌన్సిలు వారి సమాచారము నిమిత్తము వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ1-41972/2006)

18/467- శ్రీ దోనేపూడి శంకర్, 49వ డివిజన్ కార్పోరేటర్ గారు వారి ప్రతిపాదన యందు విజయవాడ నగరములో ఉన్న పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మహిళలు, బాలికలు వివిధ సందర్భాలలో కుటుంబ కలహాల వలన ఆర్థిక సమస్యల వలన తల్లిదండ్రుల బాధ్యతారాహిత్యము వలన ఆత్మహత్యల పాలగుచున్నారు. ఒక్కొక్కసారి స్వల్ప కారణాలే ఆత్మహత్యలకు కారమగుచున్నవంటే ఆశ్చర్యము కలుగుచున్నది. యిటువంటి ఆత్మహత్యల వలన ఆయా కుటుంబాలు తెగిన గాలిపటాల లాగా చెల్లా చెదురగుచున్నవి. వీటిని తగ్గించేందుకు నగరపాలక సంస్థ కొన్ని ప్రయత్నాలు చేయవలసిన అవసరముంది. పట్టణ సామాజిక అభివృద్ధి విభాగము (యు.సి.డి.) ద్వారా నగరములోని అన్ని సర్కిల్స్ మరియు ప్రధాన కార్యాలయాలలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి కుటుంబ సమస్యలతో బాధపడే వారికి కౌన్సిలింగ్ యిప్పించి ఆత్మహత్యల సంఖ్య తగ్గించేందుకు ప్రయత్నం చేయాలని ప్రతిపాదించటమైనది. సదరు ప్రతిపాదనపై కౌన్సిల్ తీర్మానము

నెం.863, ది.2-3-2006 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించియున్నారు.

అందుపై ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు నిర్వహించుటకు న్యాయపరమైన విషయములు తెలియ చేయుటకు నగరపాలక సంస్థలో తగు సలహాలు ఇచ్చు నిపుణులు లేరు. మరియు న్యాయ స్థానములలోను మరియు పోలీసు శాఖ వారు సదరు సెంటర్సు నిర్వహించుచున్నారు. కావున కార్పోరేషన్ నిర్వహించుట సాధ్యపడదని తెలియచేయడమైనది.

కావున ఈ విషయమును కౌన్సిల్ వారి సమాచారము కొరకు వుంచటమైనది.

(ఆర్.సి.యు3-53442/2005).

**19/468-** నగరపాలక సంస్థ ఆధీనములో వున్న ఖాళీ స్థలములను అమ్మివేసి ఎటువంటి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలన్నా కౌన్సిల్ వారి అనుమతికి లోబడి మాత్రమే నిర్ణయము చేయవలసినదిగా గల శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ డివిజన్ కార్పోరేటరు గారి ప్రతిపాదనపై, ఆఫీసు రిమార్కులు కోరుచున్న కౌన్సిల్ తీర్మానము నెం.183, తేది: 31-7-2006ను చదవడమైనది.

అందుపై నగరపాలక సంస్థ ఆధీనములో గల అనేక ఖాళీ స్థలములు లే-అవుట్ ఓపెన్ స్పేసెస్ అయి వున్నవనియూ, సదరు ఓపెన్ స్పేసెస్ లే-అవుట్ నందు ఏ ఉపయోగమునకు నిర్ణయింపబడినవో అందు కొరకే ఉపయోగించవలసినదిగా చూచుట నగరపాలక సంస్థ కర్తవ్యము అయివున్నది, మరియు సుప్రీం కోర్టు ఉత్తర్వులు, అందుపై ప్రభుత్వము వారు ఇచ్చిన జి.ఓ.యం.యస్. నెం.72, తేది: 20-2-2002 ప్రకారము సదరు లే-అవుట్ ఓపెన్ స్థలములను అమ్ముటకు వీలుపడదని తెలియచేయుచున్న ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.జి2-64634/06).

**20/469 -** కౌన్సిల్ వారి తీర్మానము నెం.295, ది.28-10-05ను చదవడమైనది.

శ్రీమతి పెన్మత్స దుర్గా భవాని, 53వ డివిజన్ కార్పొరేటర్ గారు 53వ డివిజన్ పరిధిలోని కె.ఎల్. రావు కాలనీ, విజయ దుర్గా నగర్ ప్రాంతములో యువకులు, విద్యార్థులు ఎక్కువగా వున్నారు. కావున వారికి ''రీడింగ్ రూము'' ఏర్పాటు చేయవలసినదిగా కోరగా, అందుపై కౌన్సిల్ వారి తీర్మానము నెం.295, తేది: 28-10-05లో ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

అందుపై సదరు ప్రాంతములను పరిశీలించగా అక్కడ విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన విజయ దుర్గా నగర్‌లో ఖాళీ ప్రదేశములు ఏమియూ లేవు మరియు రామకృష్ణాపురంలో ఒక రీడింగ్ రూము కలదు. సదరు రీడింగ్ రూమును కె.ఎల్.రావు కాలనీ, దేవీ నగర్ ప్రాంతాల ప్రజలు మరియు విజయదుర్గా నగర్ ప్రాంతాల ప్రజలు ఉపయోగించుకోవచ్చును.

కావున, సదరు కె.ఎల్.రావు కాలనీ మరియు విజయదుర్గా నగర్ ప్రాంతములో రీడింగ్ రూం ఏర్పాటు చేయవలసిన అవసరము లేదని తెలుపుతూ కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.సి3-59986/2005).

**21/470-** శ్రీమతి పి.దుర్గా భవాని, 53వ డివిజన్ కార్పొరేటర్ గారు మన్యం వీరుడు, విప్లవ యోధుడు, సాతంత్ర్య సమరయోధులు అయిన కీ.శే॥ అల్లూరి సీతారామరాజు గారి క్యాంస విగ్రహమును శ్రీ కనకదుర్గమ్మ వారధి కూడలి ప్రాంతములో ప్రతిష్ఠించుటకు ప్రతిపాదించగా కౌన్సిల్ వారు ది.9-10-2006న గల నెం.341 తీర్మానములో ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు.

సదరు శ్రీ కనకదుర్గమ్మ వారధి కూడలి నేషనల్ హైవే నెం.5 మరియు 9లకు జంక్షన్ అయి వున్నందుననూ సదరు ప్రాంతము నేషనల్ హైవే వారి క్రిందకు వస్తుందనియూ మరియు గవర్నమెంట్ వారి జి.ఓ.యం.యస్. నెం.55, ది.8-4-2003 తేదీ గల ఉత్తర్వులలో ఆర్ అండ్ బి రోడ్లపై విగ్రహములను ప్రతిష్ఠించుట నిషేధించడమైనదనియూ మరియు క్లాజు 13 ప్రకారము రోడ్డు జంక్షన్‌లలో మరియు రద్దీ ట్రాఫిక్ పాయింట్స్‌లలో విగ్రహములను ప్రతిష్ఠించుట నిషేధించుట వలననూ మరియు సదరు శ్రీ కనకదుర్గమ్మ వారధి రోడ్స్ మరియు ట్రాఫిక్ ఐలాండ్ విజయవాడ నగరపాలక సంస్థకు చెందినవి కావని తెలియజేస్తూ శ్రీ కనకదుర్గమ్మ వారధి కూడలి రెండు హై వే లకు జంక్షన్ అయినందు వలన కీ॥ శే॥ అల్లూరి సీతారామరాజు విగ్రహము ప్రతిష్ఠించుటకు అనుమతి యిచ్చుటకు వీలుపడదని ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి7-60113/2006).

శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

22/471- 57వ డివిజన్, ప్రకాష్ నగర్, సంతోషి మాతా గుడి వద్ద గల మున్సిపల్ రిజర్వు స్థలములో గత 25 సంవత్సరముల నుండి పాకలు వేసుకొని నిరుపేదలైన '7' కుటుంబాల వారు నివశించుచూ ఇంటి పన్నులు చెల్లించుచున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అచ్చట నివశించుచున్న వారు తమ పూరి పాకలు రిజిస్ట్రేషన్ కొరకు ఫీజులు చెల్లించియున్నారు. కావున వీరికి కూడా ఇళ్ళ పట్టాలు ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.441, తేది:25-11-2006 నందు వాయిదా వేయడమైనది).

శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసీ, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

23/472- ప్రస్తుతం మార్కెట్లో దొరికే నిత్యావసర వస్తువుల్లో కల్తీ అధికంగా జరుగుతోంది. ముఖ్యంగా శనగపప్పు, కందిపప్పు, పెసరపప్పుల్లో "మెటానిల్ ఎల్లో" అనే రంగువేసి నాణ్యతమైన పప్పుగా తయారు చేస్తారు. అలాగే శనగపప్పులో కేసరి పప్పును కలిపి అమ్మేస్తున్నారు. ఈ కల్తీపప్పు వల్ల "లేథరీసమ్" అనే వ్యాధి వస్తుంది. ఇది పక్షవాతం లాంటి జబ్బు, కాళ్ళు చచ్చుబడి నడవలేని స్థితికి చేరుకుంటారు. అలాగే బేకరీల నందు ఆయిల్స్ నందు నెయ్యి, పలు నిత్యావసర వస్తువుల్లో కల్తీ జరుగుతుంది. ఇటీవల నగరములో AGS పోలీసులు నెయ్యి వర్కు షాపులను తనిఖీచేసి నకిలీ ఆవు నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. కాబట్టి నగరములో కల్తీ (Adulteration) నివారించవలసినదిగాను, వినియోగదార్ల రక్షణ చట్టం 1986 (Consumer protection Act) ప్రకారం వినియోగదారులను మోసం చేస్తున్న వర్తకులపై చర్యలు తీసుకోవలసినదిగాను తద్వారా నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసినదిగాను కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

24/473- నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖా విభాగంలోని అవినీతిని అంతమొందించేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి అన్నే ప్రసన్న, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

25/474- స్టేట్ రాజకీయాలకి రాజధాని అయిన విజయవాడ కార్పోరేషన్ ఏర్పడి 25 సంవత్సరములు అయినందున "మేయరు ఇన్ కౌన్సిల్" రాష్ట్రములో మొదటగా విజయవాడ నగరపాలక సంస్థకు అవకాశము వచ్చు విధముగా ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరుపుటకు అన్ని పక్షములతో ఒక ప్రతినిధి బృందమును ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

26/475- నగరములో అవసరమైన చోట్ల ట్రాఫిక్ నియంత్రణకు, రద్దీని నియంత్రించేందుకు రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద గేటులు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మరియు శ్రీమతి కె.సరోజ, 19వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:-

27/476- జననీ సురక్ష ప్రసూతి ప్రయోజన పథకాన్ని మున్సిపల్ కార్పోరేషన్ హాస్పిటల్స్ నందు కూడా వర్తింపచేయటానికి తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ పి గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు మరియు శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు గార్ల ప్రతిపాదన:-

28/477- 24-11-06న CMOH గారి ద్వారా విడుదల కాబడిన సర్క్యులర్ Rc.CMOH/11/2006 పై చర్చ జరిపి తగిన నిర్ణయం చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసీ, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

29/478- నగరపాలక సంస్థకు చెందిన కాంప్లెక్సుల నుండి ప్రభుత్వ కార్యాలయాలు అద్దెలు బకాయిలు పడి ఖాళీచేసి ప్రైవేటు బిల్డింగ్‌లలోకి మారుచున్నారు. దీనికి ప్రధాన కారణం కార్పోరేషన్ యాక్టు ప్రకారం ఉన్న ప్రతి మూడు సంవత్సరాలకి 33 శాతం అద్దె పెంచడం. రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.35, తేది.27-02-1997 ప్రకారం ఒక చదరపు అడుగునకు రూ.3.50 పైసలు మించకూడదని ప్రతి రెండు సంవత్సరాలకి 5 శాతం పెంచమని ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఆ రూల్ ప్రకారం వాళ్ళు డ్రాచేసి అద్దెలు చెల్లిస్తున్నారు. కార్పోరేషన్ యాక్ట్ ప్రకారం పెంచిన అద్దె చెల్లించమని నోటీసు ఇచ్చినా సంబంధిత అధికార్లు అదనపు బడ్జెట్ కేటాయించమని వారి వార్పై అధికారులకు (Head of Department) తెలియజేసిన వాళ్ళ కున్న ఉత్తర్వుల ప్రకారం పెరిగిన అద్దె మంజూరు కావడం లేదు. దీని వలన కార్పోరేషన్‌కు లక్షలాది రూపాయలు బకాయిలు పడి, చెల్లించలేక ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీ చేస్తున్నారు. త్వరలో మరి కొంత మంది ఖాళీ చేసి వెళ్ళే ప్రమాదముంది. కావున ఈ సమస్యకు పరిష్కారం కౌన్సిల్‌లో చర్చించి రాష్ట్ర ప్రభుత్వముతో సంప్రదింపులు జరిపి ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీ చెయ్యకుండా మరియు ప్రైవేటు బిల్డింగ్‌లలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఖాళీగా ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌లలోకి తిరిగి తీసుకురావలసినదిగాను తద్వారా నగరపాలక సంస్థ ఆదాయం పెంచాలని కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

30/479- 45వ డివిజన్ మధురానగర్ గద్దె వెంకట్రామయ్య పార్క్ రోడ్డు ఎంట్రన్స్‌లో ఒక ప్రక్క పార్కు, మరో ప్రక్క ఖాళీ స్థలం ఉండటం వలన పురుషులు బహిరంగంగా మూత్ర విసర్జన (ఓపెన్ యూరినేషన్) చేస్తున్నారు. దీని వలన ఆ రోడ్డు గుండా మహిళలు తిరగాలంటే ఇబ్బందికరంగా ఉంది. దుర్వాసన వస్తుంది. ప్రజారోగ్యానికి భంగకరముగా ఉంది. కావున ఆ ప్రాంతములో యూరినల్స్ పాయింట్ నిర్మించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

31/480- 45వ డివిజన్ మధురానగర్‌లో 4 అంగన్‌వాడీ కేంద్రాలు కలవు. వాటిలో కనీస సదుపాయాలు మరియు సిబ్బంది లేక వాటి నిర్వహణకు పలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు :

నేతాజీ రోడ్డు, కమ్యూనిటీ హాలు నందు గల అంగన్‌వాడీ కేంద్రములో పిల్లలు 30 మంది ఉన్నారు. దీనిలో విద్యుత్ సౌకర్యం లేదు. టాయిలెట్స్ లేవు. ఫ్లోరింగ్ రాళ్లన్నీ క్రిందకు కృంగిపోయి కొన్ని రాళ్ళు పగిలి పోయినవి. ఎలకలు, పందికొక్కులు ఇసుక అంతా తోడివేసి పిల్లలకు పెట్టే ఆహారం పాడుచేస్తున్నవి. పైన శ్లాబు నుండి నీరు కారి విద్యార్థుల కోసం అంటించిన పోస్టర్లు, కథల చార్టులు తడిసిపోవుచున్నవి.

కావున పైన తెల్పిన కనీస సదుపాయాలు కల్పించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ పత్తి నాగేశ్వరరావు, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

32/481- అండర్ గ్రౌండ్ డ్రైనేజిలో పని చేయుచున్న సిబ్బంధిని, మరియు వాటర్ సెక్షన్ నందు పనిచేయుచున్న సిబ్బందిని ప్రక్షాళన చేయలేదు. కమీషనర్ గారు నగరపాలక సంస్థలో వున్న అన్ని విభాగాలలో వున్న సిబ్బందిని ప్రక్షాళన చేశారు. కానీ పై తెలిపిన రెండు విభాగాలలో ఎందుకు ప్రక్షాళన చేయటం లేదు. ఇప్పటికైన సరే కమీషనర్ గారు చొరవ తీసుకొని ఈ విభాగములలో ఉన్న సిబ్బందిని ప్రక్షాళన చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

33/482- 28వ డివిజన్ యందు పాత హెచ్.బి.కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనిచేయటం లేదు. దాని స్థానములో క్రొత్తగా పైపు లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

34/483- 15వ డివిజన్ మరియు 14వ డివిజన్‌కి మధ్యలో పార్కు వున్నది. అది ఎటువంటి అభివృద్ధి జరగడం లేదు. కావున ఈ పార్కును అన్ని హంగులతో తిరిగి పిల్లలు ఆడుకొనే పరికరాలతో నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

35/484- షేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్యశాలలో గర్భిణీ స్త్రీలు అపరేషన్ కొరకు రూ.875/-లుగా నిర్ణయించిన యూజర్ ఛార్జీలు రద్దు చెయ్యాలి అని ప్రతిపాదించటమైనది.

36/485- నగరపాలక సంస్థ ఆసుపత్రులలో కుక్క కాటుకు ఇంజక్షన్ చేయుటకు తెల్ల కార్డుదారులుకు రూ.50/-లు. తెల్ల కార్డులేని వార్కి రూ.200/-లు వసూలు చేస్తున్నారు. కావున వెంటనే వసూలు చేస్తున్న యూజర్ ఛార్జీలను రద్దు చెయ్యాలి. ఉచితముగా వైద్యం అందించాలి అని ప్రతిపాదించడమైనది.

శ్రీమతి మురపాల సత్యవతి, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

37/486- 58వ డివిజన్ కొత్త రాజీవ్ నగర్, ప్లాట్ నెం.1471 ఎదుట ఉన్న నగరపాలక సంస్థ పార్కు స్థలములో కమ్యూనిటీ హాలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

38/487- 58వ డివిజన్‌లో రాజీవ్ గాంధీ యు.పి. మున్సిపల్ స్కూలును 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు అప్-గ్రేడ్ చేయాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

39/488- మంచినీటి మీటర్లు ఏర్పాటు చేసిన ఎసెస్‌మెంట్‌దారుల నుండి స్పాట్ బిల్లింగ్ పేరుతో వసూలు చేస్తున్న సర్వీస్ ఛార్జీలను రద్దు చేయవలసినదిగాను, బిల్లుల జారీకి ప్రైవేటీకరణ రద్దు చేసి నగరపాలక సంస్థ సిబ్బందిచే చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

40/489- నగరపాలక సంస్థ పాఠశాలలన్నింటిలోను మంచినీటి సౌకర్యం మెరుగుదల చేయవలసినదిగాను, ఆక్వా గార్డులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

41/490- నగరములోని వివిధ ప్రభుత్వ శాఖలు, నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాల్లో అనేక సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న పేదలకు, అదే ప్రదేశాలల్లో పక్కా గృహ నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

42/491- శ్రీరామ్ ఎనర్జీ సిస్టమ్స్ (చెత్త నుండి విద్యుత్ తయారు చేయు పరిశ్రమ) వలన విపరీతమైన దుర్వాసన, శబ్ద కాలుష్యం, తీవ్రమైన పర్యావరణ సమస్యలు తలఎత్తి పరిసర ప్రాంతవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

43/492- వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పిలిచిన టెండర్లకు కాంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేయకపోవడం ఫలితంగా అభివృద్ధి పనులలో జరుగుతున్న జాప్యాన్ని నివారించుటకు అవసరమైన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

44/493- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండవ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులను ఆమోదించవలసినదిగాను, తదనుగుణంగా విజయవాడ నగరపాలక సంస్థకు తగు సహాయం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

45/494- నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న 'వేకెంట్ లాండ్ టాక్స్' (VLT) వసూళ్ళను నిలిపి వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పి. గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

46/495- స్థానిక శ్రీనగర్ కాలనీలోని వాటర్ రిజర్వాయర్ వద్ద నిరుపేదలు గత 20 సంవత్సరములుగా వుంటున్నారు. అగ్ని ప్రమాదాలకు గురి అయినారు. మన కార్పోరేషన్ వారు రిజర్వాయర్ నిర్మాణం చేసే సమయంలో వారిని ప్రక్కన వున్న జాగాలో పాకలు వేసుకోమనినాము. రిజర్వాయర్ ప్రారంభ సమయంలో ఎం.ఎల్.ఏ., గారు, మేయరు గారు, కమీషనర్ గార్లు వారి యొక్క దీన అవస్థను చూచి ప్రత్యామ్నాయం చూపడానికి సమ్మతించినారు. కావున సదరు ప్రాంతములోని వారికి వసతి సౌకర్యం కల్పించాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ మునీర్ అహ్మద్, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదన:-

**47/496**- నగరపాలక సంస్థ పరిధిలో నివసించు బీద మరియు మధ్య తరగతి ముస్లిం ప్రజలు వారిలో ఒకరు మరణించినప్పుడు స్మశానానికి తీసుకువెళ్ళే సౌకర్యం లేక మరియు స్మశాన వాటికలలో సమాధులు తీసే వ్యక్తి లేక ఖర్చులు భరించే స్తోమత లేక ఇబ్బందిపడుచున్నారు. కావున వారి సౌకర్యార్థం జనాజా వ్యాన్ సదుపాయములతోపాటు 5 ప్రధాన స్మశాన వాటికలలో 5 గురు వ్యక్తులను (సమాధులు త్రవ్వుట కొరకు) నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి. గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

48/497- విజయవాడ నగరపాలక సంస్థ నందు ఖాళీగా ఉన్న ఎస్.సి., మరియు ఎస్.టి., బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీగా ఉండుట వలన, ప్రస్తుతము పని భారము పెరిగి సకాలములో పని చేయలేని పరిస్థితి ఏర్పడుచున్నది. కావున త్వరితగతిన ఖాళీగా ఉన్న ఎస్.సి., మరియు ఎస్.టి., బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము వారిని కోరవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

49/498- 19వ డివిజన్ సూర్యారావు పేటలో వివిధ వీధి రోడ్ల ప్రక్కన సైడు డ్రైయిన్లు లేకపోవడం వలన వర్షం నీరు నిల్వ ఉండి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే

ఈ క్రింది తెల్పిన వీధులలో రోడ్ల ప్రక్కన సైడు డ్రైయిన్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

1.చలసాని వారి వీధి, 2. దాసరి వారి వీధి, 3. కోవెలమూడి వారి వీధి, 4. సూర్యనారాయణ వీధి, 5. జడగం వారి వీధి, 6. నరసింహనాయుడు వీధి.

పైన తెల్పిన వీధి రోడ్ల ప్రక్క సైడు డ్రైయిన్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**50/499-14**వ డివిజన్లో బాలాజీ నగర్ గాజుల వెంకటేశ్వర రావు వీధి మొదటిలో అక్కడ ప్రజల సౌకర్యార్థం మంచినీటి బోరు పంపు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**51/500-** బాలాజీ నగర్ మేజర్ డ్రైయిన్ మీద ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**52/501-** కోటినగర్‌లోని (పోలీస్ కాలనీ) డ్రైయినేజీ మొత్తము చర్చి రోడ్డు నుండి మరియు నాల్గవ రోడ్డు నుండి కృష్ణా నదిలో కలిసేచోట, మొన్న వరదలు వచ్చిన కారణముగా కోత ఎక్కువగా కోయడం వలన డ్రైయిన్స్ విరిగిపోవుచున్నందున డ్రైయిన్స్‌ను వెంటనే నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**53/502- 14**వ డివిజన్‌లోని కోటి నగర్ (పోలీస్ కాలనీ)లోని ఎనిమిది కల్వర్టుల తూములు, కాలువల కంటే ఎత్తుగా ఉండుట వలన డ్రైయిన్లలోని నీరు నిలిచిపోయి తీవ్ర దుర్గంధం ఏర్పడుచున్నందున, ఎనిమిది కల్వర్టుల తూములను మార్చి కొత్త కల్వర్టులను నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**54/503-** కోటినగర్‌లోని (పోలీస్ కాలనీ) **8** రోడ్లలోను మరియు మెయిన్ రోడ్డు నందు డ్రైయిన్ల రిపేరు మరియు కొత్త డ్రైయిన్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**55/504-** కళా నగర్ ఇసుక పనివారల రోడ్లు మరియు సైడ్ డ్రైయిన్లు కృష్ణా నది అంచున ఉన్నటువంటి రోడ్ల చివర్న రోడ్లు కొట్టుకొని పోకుండా సి.సి.వాల్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**56/505-** గీతా నగర్ కరకట్టకు తూర్పు వైపున కరకట్ట మట్టి వర్షానికి కొట్టుకొని పోయి, కరకట్ట వెంబడి వున్న సిమెంట్ రోడ్డు పగిలిపోయి తీవ్ర నష్టం కలుగుచున్నందు వలన కరకట్ట తూర్పు వైపున కొండ రాళ్ళతో రివిట్‌మెంట్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతపాదించడమైనది.

**57/506- 14**వ డివిజన్‌లోని మొత్తం రోడ్లు ఇంతకు పూర్వము (షుమారు **15** సం.ముల క్రిందట) ప్రజా భాగస్వామ్యముతో వేసుకొన్నారు. అప్పటి నుంచి అనేక పర్యాయములు వరదలు రావడం వలన డ్రైయిన్లు అన్నీ పాడైపోయినవి. రోడ్లు, డ్రైయిన్ల కంటే ఎత్తుగా వుండుట వలన, రోడ్లు విరిగిపోవు చున్నందున ఈ క్రింది రోడ్లలో డ్రైయిన్లు ఎత్తు పెంచి, రోడ్ల అంచున గ్రావెల్ వేయించగలరని ప్రతిపాదించడమైనది:
భవానీ రోడ్డు, కృష్ణ వేణి రోడ్డు, శివశంకర రోడ్డు, వి.యం.ఆర్. రోడ్డు, నీలవేణి రోడ్డు, శ్రీ సాయిరామ్ కట్ పీసెస్ రోడ్డు, ఎర్రబోతు వారి రోడ్డు, ఎన్.రఘు రోడ్డు, అయ్యప్ప రోడ్డు, ఎన్.రఘు రోడ్డుకు యస్.ఆర్.కె.యం. పబ్లిక్ స్కూలు మధ్యన వున్న అడ్డ రోడ్డు.

**58/507- 14**వ డివిజన్‌లోని కోటినగర్ మెయిన్ రోడ్డు **40** అడుగులు వుండి, కోటి నగర్, సత్యన్నారాయణ నగర్, కళా నగర్ వారికి ప్రధాన రహదారి అగుట మూలముగా ఇప్పుడు వున్న ట్యూబ్ లైట్ల కాంతి సరిపోనందున ఆ రోడ్డులో యస్.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**59/508-** **14**వ డివిజన్‌లోని ఈ క్రింది రోడ్డులను బి.టి.రోడ్డులుగా మార్చ వలసినదిగా ప్రతిపాదించడమైనది : (రజిత్ భార్గవ అడ్డ రోడ్డు నుండి ఠాగూర్ రోడ్డు మరియు శివ గంగా భవానీ రోడ్డు).

**60/509-** మన రాష్ట్రములో స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులను రొటేషన్ పద్ధతిలోను, కొన్నిసార్లు లాటరీల పద్ధతి ద్వారా ఆయా కార్పోరేషన్‌లకు, మున్సిపాలిటీలకు, గ్రామాలకు, బి.సి., యస్.టి., యస్.సి., మరియు జనరల్ స్థానాలను ప్రతి ఐదు సంవత్సరములకు మార్పు చేసే విధముగా అభ్యర్థులను( స్త్రీ మరియు పురుషులు) ఎన్నుకొనుట జరుగుచున్నది. ఒక్కొక్కసారి స్థానిక సంస్థలలో (మేయరు, మున్సిపల్ ఛైర్మన్, సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్) గా ఎన్నికైన అభ్యర్థులకు మరలా ఐదు సంవత్సరములకు ఆ స్థానము బి.సి., యస్.టి., యస్.సి., జనరల్ మహిళా/పురుషులు ఏది అవుతుందో తెలియని పరిస్థితి. కావున, సరియైన జనాబా లెక్కల ఆధారంగా యస్.సి.లు ఎక్కువగా వున్నచోట ( స్త్రీ మరియు పురుషులను లెక్కలోకి తీసుకొని), యస్.సి.,లకు, బి.సి.లు వున్నచోట బి.సి.లకు; యస్.టి.లు వున్నచోట యస్.టి.లకు; ఓ.సి.లు వున్నచోట ఓ.సి.లకు కేటాయించే విధానాన్ని అమలుపర్చవలసినదిగాను, అదే విధానాన్ని శాసన సభ, లోక్ సభలకు కూడా యస్.టి., యస్.సి., బి.సి., జనరల్ – రిజర్వేషన్ అమలుపరిచే విధంగా విజయవాడ కౌన్సిల్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగు సూచనలు పంపవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

61/510- కేదారేశ్వరి పేట, 5వ లైను నందు గల వెలగపూడి లక్ష్మణదత్తు ఎలిమెంటరీ స్కూల్ నందు ప్రస్తుతము '5వ తరగతి' వరకు కలదు. ఈ ప్రాంతములో స్కూల్ నందు పేద విద్యార్థులు పై తరగతుల విద్య కొరకు దూర ప్రాంతములకు వెళ్ళుటకు ఇబ్బంది దృష్ట్యా పేద విద్యార్థుల సౌకర్యార్థం వెలగపూడి లక్ష్మణదత్తు ఎలిమెంటరీ స్కూల్ నందు 6వ తరగతి మరియు 7వ తరగతిలకు అప్ గ్రేడ్ సౌకర్యము ఏర్పాటు కొరకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

62/511- కుందావారి కండ్రిక గ్రామంలోని బోర్ వెల్ దగ్గర నుంచి వున్న డ్రైను తరచూ పూడిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న రీత్యా బోర్‌వెల్ నుంచి పాయకాపురం రోడ్డు వరకు అవుట్‌ఫాల్ డ్రైన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

63/512- 59వ డివిజన్‌లోని యన్.యస్.సి. బోస్ నగర్ నుంచి కుందా వారి కండ్రికకు వెళ్ళు ఉడా రోడ్డు పూర్తిగా దెబ్బ తిన్నది. దీనివల్ల ప్రజలు నున్న రోడ్డు నుంచి తిరిగి వెళ్ళ వలసి వస్తున్నది. ఈ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ సంపర రామమోహనరావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:-

64/513- విజయవాడ నగరములో అనేక వీధులలో రోడ్డు కటింగుల వలన ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. టాటా కంపెనీ, రిలయన్స్, బి.యస్.యన్.యల్. మొదలగు కంపెనీల వారే కాక, నగరపాలక సంస్థ వారు వాటరు పైపు లైను రిపేరులకు మరియు మార్చుటకు తీసిన గోతులు నెలల తరబడి పూడ్చుట లేదు. ఉదాహరణకు బ్రాహ్మణ వీధి, రథం సెంటర్ నుండి రావి చెట్టు వరకు ఇదే విధముగా అనేక ప్రాంతాలలో సరి అయిన సమయములో రిపేరు చేయక పోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అగుచున్నారు. కావున ఇటువంటి పనులు కార్పోరేషన్ అధికారులు గుర్తించి తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ శిష్టా రామలింగమూర్తి, 51వ వార్డు మరియు శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్, 5వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:-

65/514- మన దేశములో అనేక రాష్ట్రములలో ఉన్న విధముగా "Mayor in Council" విధానమును మన నగరపాలక సంస్థకు వర్తింపచేసి ప్రజాస్వామ్య పెద్ద దేశమైన మన దేశము నందలి ఈ నగరములో ప్రజా ప్రతినిధులచే పరిపాలన జరుగు విధముగాను మరియు రాష్ట్రములోని ఇతర నగరపాలక సంస్థలలో కూడా ఇదే విధానముతో పాలన జరుగునట్లు రాష్ట్ర ప్రభుత్వము తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

66/515- సింగ్‌నగర్ వాంబే కాలనీ గృహ నిర్మాణములో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వార్పై తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

67/516- సింగ్‌నగర్ వాంబేకాలనీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ తదితర ప్రాంతాలలో ప్రభుత్వం పేదలకు నిర్మించియిచ్చిన పక్కా గృహాలు పూర్తిగా దెబ్బతిన్నందున, ఆయా గృహాల పున:నిర్మాణం కొరకు తగు ప్రాజెక్ట్ రిపోర్టును రూపొందించి, జె.ఎన్.ఎన్.యు.ఎం.ఆర్. పథకం ద్వారా నిధులు పొందుటకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

68/517- నగరములో వివిధ ప్రాంతాలలో కొన్ని కాలనీలకు, కొన్ని వీధులకు నీటి సరఫరా నిలుపుదల చేసేటటువంటి, ఎలాంటి సమాచారము లేకుండా ఆకస్మికముగా చేపట్టే చర్యలు చేయరాదని, ఆ విధముగా అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

69/518- 22, 23వ డివిజన్ల పరిధిలో నున్న శానిటరీ కార్యాలయం మరియు పన్నుల వసూలు కేంద్రములను పున:నిర్మాణం చేసేందుకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

70/519- భూగర్భ డ్రైనేజి పథకం నిర్మాణ పనులు అమలు జరుగుచున్న కృష్ణలంక ప్రాంతంలో రోడ్లు అన్నియూ అస్తవ్యస్తంగా ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులకులోను అవుచున్న స్థితిని గమనం ఉంచుకొని సి.సి.రోడ్లు పున:నిర్మాణం చేసేందుకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

71/520- కృష్ణలంక ప్రాంతములో మంచినీటి సరఫరా సప్లయి వేళలను క్రమబద్ధీకరించి నిర్ధిష్ట సమయాన్ని పాటించేలా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

72/521- కృష్ణలంక, రాణిగారితోట ప్రాంతాములో ఉన్న నగరపాలక సంస్థ కమ్యూనిటీ హాలుని ప్రైవేట్ సంస్థలకు లీజుకు ఇవ్వడం రద్దుపరిచి నగరపాలక సంస్థ ద్వారా నిర్వహణ చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

తీసివెయబడినది

శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసీ, 45వ వార్డు మెంబరు గారు విజయవాడ నగరపాలక సంస్థ వారి జిమ్స్ నందు జిమ్ పరికరములు తక్కువుగా ఉన్నందున చాలా మంది ప్రైయివేటు జిమ్‌లకు వెళ్ళు చున్నారని, సంబంధిత పరికరములు ఎక్కువగా ఉన్నట్లయితే కార్పోరేషన్ జిమ్‌లకు అధికముగా వినియోగించుట వలన ఆదాయం కూడా ఎక్కువగా వచ్చునని తెల్పుచూ మరియు కార్పోరేషన్ నందు పని చేయుచున్న వివిధ కోచ్‌ల యొక్క వేతనములు స్వీపరులు కన్నా చాలా తక్కువుగా ఉన్నందున సదరు వేతనములను పెంచవలసినదిగా కోరగా, కౌన్సిల్ వారి తీర్మానం నెం.258, తేది.30.08.2006 నందు ఆఫీసు వారి రిమార్కులను కోరుతూ తీర్మానించడమైనది.

పై తీర్మానము ననుసరించి ఆఫీసు వారి రిమార్కులను కమీషనరు గారికి సమర్పించగా, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) ఆధ్వర్యములో శిక్షణ పొంది, సర్టిఫికెట్ పొందిన కోచ్‌లకు వేతనము నెలకు రూ.4,000/-లు, ఇతర కోచ్‌లకు రూ.3,000/-లు చెల్లించుచున్నట్లు తెలియచేసియున్నారు. ప్రస్తుతము నగరపాలక సంస్థ యందు పని చేయుచున్న కోచ్‌లకు నెలకు రూ.2,500/-లు లేదా రోజుకు రూ.70/-లు చెల్లించుచున్నాము. సదరు విషయముపై నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్సు (NIS) వారి వేతనాల ప్రకారం మన కోచ్‌లకు కూడా చెల్లించుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.డి.యస్.65048 / 06)

**59**వ డివిజన్‌లో కుందావారి కండ్రిక గ్రామములో అంగన్‌వాడీ సెంటర్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. సదరు ప్రతిపాదనపై కౌన్సిల్ తీర్మానము నెం.**892**, ది.**2-3-2006** నందు ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించియున్నారు.

అందుపై అంగన్‌వాడీ సెంటర్‌ను ఏర్పాటు చేయుట ప్రాజెక్టు డైరెక్టర్ మహిళా శిశు సంక్షేమ శాఖ వారికి సంబంధించినది.

కావున ఈ విషయమును కౌన్సిల్ వారి సమాచారము కొరకు వుంచటమైనది.
**(ఆర్.సి.యు3-53442/2005).**

నగరపాలక సంస్థ చెందిన స్విమ్మింగ్ ఫూల్స్ నష్టాలతో నడుస్తున్నవి. ఎక్సర్ సైజులలో అన్నింటి కన్నా స్విమ్మింగ్ బెస్ట్ ఎక్సర్‌సైజ్. ఇటీవల రవీంద్ర భారతి స్కూల్ పలువురు విద్యార్థులు ఈత రాక మృతి చెందిన విషయము నగర ప్రజలకు విదితమే. నగరములోని స్కూళ్ళ యాజమాన్యం విద్యార్థుల నుండి స్పోర్ట్సు నిమిత్తం ఫీజులు వసూలు చేస్తారు. కాని చాలా స్కూళ్ళకి గ్రౌండ్ సౌకర్యాలు లేవు. కావున స్కూలు యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి విద్యార్థులకు స్విమ్మింగ్ ఫూల్స్ నందు లేదా గ్రౌండ్ నందు కొంత సమయము కేటాయిస్తామని తెలియజేస్తే మనం కేటాయించిన టైముకు వారు స్కూల్ బస్సులలో విద్యార్థులను తీసుకువచ్చి, స్విమ్మింగ్ మరియు ఆటలు నేర్పించే అవకాశం ఉంది. తద్వారా ఫీజులు ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం పెరుగుతుంది. విద్యార్థులకు స్విమ్మింగ్, ఆటలలో ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుంది. కావున నగరములోని అన్ని స్కూళ్ళ విద్యార్థులను స్కూలు యాజమాన్యం ద్వారా ఆహ్వానించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ "కౌన్సిల్" వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం: 471 తేది:6-1-2007

అంశము :

శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

57వ డివిజన్, ప్రకాష్ నగర్, సంతోషి మాతా గుడి వద్ద గల మున్సిపల్ రిజర్వు స్థలములో గత 25 సంవత్సరముల నుండి పాకలు వేసుకొని నిరుపేదలైన '7' కుటుంబాల వారు నివశించుచూ ఇంటి పన్నులు చెల్లించుచున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అచ్చట నివశించుచున్న వారు తమ పూరి పాకలు రిజిస్ట్రేషన్ కొరకు ఫీజులు చెల్లించియున్నారు. కావున వీరికి కూడా ఇళ్ళ పట్టాలు ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

తీర్మానము:-ప్రతిపాదన ఆమోదించడమైనది

సం.మల్లిక బేగం
మేయరు మరియు సభాధ్యక్షులు

//నకలు//

విజయవాడ నగరపాలక సంస్థ "కౌన్సిల్" వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం: 461 తేది:6-1-2007

అంశము :

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వ్యాధులు ప్రభలకుండా నియంత్రించుటకుగాను, ఓపెన్ డెఫికేషన్ నియంత్రించుటకుగానూ, విస్తృతముగా కమ్యూనిటీ టాయిలెట్స్ B.O.T. (Built Operate Transfer) ప్రాతిపదికపై నిర్మాణము గావించుటకుగాను సీల్డు టెండర్లు పిలువగా, 1. మెసర్స్: సువిధ శానిటేషన్, హైదరాబాద్; 2. ఓమ్ సాయి స్కాట్‌లాండ్ సెక్యూరిటీ హెల్త్ అండ్ శానిటేషన్ సర్వీసెస్, తిరుపతి; 3. మెస్సర్స్: ఎవర్‌గ్రీన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, హైదరాబాద్; 4. మెస్సర్స్: శానిటేషన్ కన్సల్‌టెన్సీ సర్వీసెస్, హైదరాబాద్; 5. మెస్సర్స్: టాయ్‌లెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ; 6. మెస్సర్స్: అఖిల భారతీయ పర్యావరణ్ అవమ్ గ్రామీన్ వికాస్ సంస్థాన్, న్యూ ఢిల్లీ వారు పాల్గొనియున్నారు. అందులో మెస్సర్స్: టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ వారు మరియు మెస్సర్స్: అఖిల భారతీయ పర్యావరణ్ అవమ్ గ్రామీన్ వికాస్ సంస్థాన్, న్యూ ఢిల్లీ వారు టెక్నికల్ బిడ్ నందు క్వాలిఫై అయినారు. తదుపరి ఫైనాన్సియల్ బిడ్ ఓపెన్ చేయగా, ఈ క్రింది తెలిపిన విధముగా వారు B.O.T. పిరియడ్ కోట్ చేసియున్నారు.

| క్రమ సంఖ్య | టాయిలెట్స్ నిర్మాణ ప్రదేశము | అఖిల భారతీయ పర్యావరణ్ అవమ్ గ్రామీణ వికాస్ సంస్థాన్ వారు కోట్ చేసిన B.O.T. పిరియడ్ | మెస్సర్స్: టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కోట్ చేసిన B.O.T. పిరియడ్ |
|---|---|---|---|
| 1. | గణేష్ టెంపుల్ వద్ద, కెనాల్ రోడ్డు | 4 సంవత్సరములు 2 నెలలు | 14 సంవత్సరములు |
| 2. | వెటర్నరీ హాస్పిటల్ బ్రిడ్జి, ఎన్.హెచ్.-5 వద్ద | 4 సంవత్సరములు 2 నెలలు | 24 సంవత్సరములు |
| 3 | బెంజి సర్కిల్ వద్ద | 4 సంవత్సరములు 2 నెలలు | 14 సంవత్సరములు |
| 4 | కూర్మయ్య వంతెన వద్ద, సాంబమూర్తి రోడ్డు. | 14 సంవత్సరములు 4 నెలలు | 27 సంవత్సరములు |
| 5 | గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్, ముత్యాలంపాడు వద్ద | 9 సంవత్సరముల 2 నెలలు | 27 సంవత్సరములు |

పై బిడ్డర్స్‌లో B.O.T. పిరియడ్ కోట్‌చేసిన, మెస్సర్స్: అఖిల భారత పర్యావరణ్ అవమ్ గ్రామీణ వికాస్ సంస్థాన్, న్యూ ఢిల్లీ వారికి పై ప్రదేశములలో మోడరన్ టాయిలెట్స్ నిర్మాణమునకు B.O.T. ప్రాతిపదికన ఈ క్రింది ముఖ్య షరతులు మరియు కండీషన్స్‌తో అనుమతి ఇవ్వడమైనది :

1. పార్టీ 75 శాతము టాయిలెట్స్ బయటి గోడలు ఎడ్వర్‌టైజ్‌మెంట్‌నకు ఉపయోగించుకొనుటకునూ, 25 శాతము కార్పొరేషన్ వారికి కేటాయించుటకునూ,
2. పార్టీ ఈ క్రింది తెల్పిన యూజర్ ఛార్జీలు వసూలు చేసుకొనుటకు :
   ఎ) యూరినల్స్ ఉపయోగించినందులకు రూ.0.50
   బి) టాయిలెట్స్ ఉపయోగించినందులకు రూ.2.00
   సి) స్నానమునకు ఉపయోగించినందులకు రూ.5.00
3. కరెంటు, నీటి ఛార్జీలు, డ్రైనేజి ఛార్జీలు మరియు ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఛార్జీలు పార్టీ చెల్లించుకొనవలెను.

కావున, పై విషయమును కౌన్సిల్ వారి సమాచారము కొరకు కౌన్సిల్ వారి ముందుంచుచూ రికార్డు చేయుటకు ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.2-31538/2006).

తీర్మానము :- రికార్డు చేస్తూ యూరినల్స్ ఉపయోగించినందుకు రుసుము వసూలు చేయరాదనియూ స్నానమునకు ఉపయోగించినందుకు రూ.3 మాత్రమే వసూలు చేయవలెనని తీర్మానించడమైనది.

సం./- మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు

//నకలు//

విజయవాడ నగరపాలక సంస్థ "కౌన్సిల్" వారి తీర్మానమునకు నకలు

తీర్మానము నెం: 462 తేది:6-1-2007

అంశము :

మెస్సర్స్: టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్, న్యూ ఢిల్లీ వారికి మోడరన్ టాయిలెట్స్ B.O.T. ప్రాతిపదికన పబ్లిక్ కమ్యూనిటీ టాయిలెట్స్, హైదరాబాద్, విశాఖపట్నం నగరములందు నిర్వహించుచున్న అనుభవము కలదు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా నియంత్రించుటకుగాను, ఓపెన్ డెఫికేషన్ నియంత్రించుటకుగానూ, విస్తృతముగా కమ్యూనిటీ టాయిలెట్స్ B.O.T. (Built Operate Transfer) ప్రాతిపదికపై నిర్మాణము గావించుటకుగాను మెస్సర్స్: టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఈ క్రింది 5 ప్రదేశములలో మోడరన్ టాయిలెట్స్ నిర్మాణమునకు అనుమతించడమైనది.

1. కాళేశ్వర రావు మార్కెట్టు – వస్త్రలత దగ్గర.
2. ఎన్.టి.ఆర్. విగ్రహము దగ్గర – మహాత్మా గాంధీ రోడ్డు
3. బీసెంట్ రోడ్డు మార్కెట్టు – వి.యం.సి. కాంప్లెక్స్ ఎదురుగా
4. మహాత్మా గాంధీ రోడ్డు – ఆటోనగర్ రోడ్డు మలుపు వద్ద
5. రాజగోపాలాచారి రోడ్డు – ఎల్.ఐ.సి. ఆఫీసు దగ్గర.

మెస్సర్స్: టాయిలెట్స్ అండ్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ వారికి మోడరన్ టాయిలెట్స్ నిర్మాణమునకు B.O.T. ప్రాతిపదికపై ఈ క్రింది ముఖ్య షరతులు మరియు కండీషన్‌లతో అనుమతి యివ్వడమైనది:

1. బి.ఓ.టి. పిరియడ్ 10 సంవత్సరములు.

2. పార్టీ ఈ క్రింది తెలిపిన యూజర్ ఛార్జీలు మాత్రమే వసూలు చేసుకొనవచ్చును.
   ఎ) యూరినల్స్ ఉపయోగించినందులకు రూ.0.50
   బి) టాయిలెట్స్ ఉపయోగించినందులకు రూ.2.00
   సి) స్నానమునకు ఉపయోగించినందులకు రూ.5.00

3. పార్టీ 75 శాతము టాయిలెట్స్ బయటి గోడలు ఎడ్వర్‌టైజ్‌మెంట్‌నకు ఉపయోగించుకొనుటకునూ, 25 శాతము కార్పొరేషన్ వారికి కేటాయించుటకునూ,

4. కరెంటు, నీటి ఛార్జీలు, డ్రైనేజి ఛార్జీలు మరియు ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఛార్జీలు పార్టీ చెల్లించుకొనుటకు.

కావున, పై విషయమును కౌన్సిల్ వారి సమాచారము కొరకు కౌన్సిల్ వారి ముందుంచుచూ రికార్డు చేయుటకు ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎఫ్.2-68621/2006).

తీర్మానము :- సదరు " 5 " ప్రదేశాలలో టాయిలెట్స్ నిర్మాణమునకు ఓపెన్ టెండర్స్ పిలువవలసినదిగా తీర్మానించడమైనది.

సం./- మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు
విజయవాడ నగరపాలక సంస్థ

//నకలు//

దే.05-01-2007 శుక్రవారము మధ్యాహ్నము గం.3.00లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

73/522- M/s. ఆంధ్రా హాస్పటల్స్ వారి తరపున డాక్టర్ పి.వి.రమణ మూర్తి, రమణ గ్యాస్ట్రో అండ్ లాపరోస్కోపి సెంటర్ వారు ఒక వైద్యుల బృందముతో క్యాన్సర్ నివారణ విభాగాన్ని నిర్వహించుటకు సంకల్పించినట్లుగా దానిని సి.వి.ఆర్.మునిసిపల్ కాంప్లెక్స్ ప్రక్కన గల 400 చదరపు గజముల స్థలము కోరినందున సదరు విషయమును ప్రభుత్వము వారికి రిఫర్ చేయగా సదరు విషయమును పరిశీలించిన పిదప సి.వి.ఆర్.కాంప్లెక్సు నందు హాస్పటల్ బ్లాక్‌నకు దక్షిణ భాగములో గల 400 చదరపు గజముల స్థలమును M/s. ఆంధ్రా హాస్పటల్స్ వారికి 12 సంవత్సరములకు రూ.5 లక్షలు సాంవత్సరిక అద్దెగా చెల్లించే పద్ధతిపై మరియు సదరు విభాగానికి కావలసిన భవనాలను వారి సొంత ఖర్చుపై నిర్మించుకొని లీజు కాలము ముగిసిన పిదప నగరపాలక సంస్థకు అప్పగించే షరతుపై లీజు అనుమతిస్తు ప్రభుత్వము వారిచే జారీచేయబడిన జి.ఓ.యం.యస్.నెం. 572, MA & UD డిపార్టుమెంట్, ది.08-11-2006ను కౌన్సిల్ వారి రికార్డు నిమిత్తము ఉంచడమైనది.

దరిమిలా డాక్టర్ పి.వి.రమణ మూర్తి M/s. ఆంధ్రా హాస్పటల్స్ వారి తరపున వారి ది.15-11-2006 నాటి ఆర్జీయందు BAARC ముంబాయి వారి సూచన మేరకు 400 చదరపు గజముల స్థలము సదరు క్యాన్సర్ యూనిట్ స్థాపనకు సరిపోనందున మరియొక 300 చదరపు గజముల స్థలమును ఇప్పటికే ఎలాట్ చేసిన స్థలమునకు ఆనుకొని కేటాయించవలసినదిగా కోరుతూయున్న ఆర్జీని కౌన్సిల్ వారి ముందుంచుచూ తగిన నిర్ణయమును కోరుచూయున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ7-6460/2001)

74/523- కార్పోరేషన్ చట్టములోని 98వ సెక్షను ననుసరించి, విజయవాడ నగరపాలక సంస్థ ది.23.11.2005న తీర్మానము నెం.438 నందు ఈ క్రింది 11 ప్రత్యేక కమిటీలను (సభ్యులతో సహా) ఏర్పాటు చేసియున్నారు.

1) ఆర్థిక, ఆడిట్ కమిటీ, 2) సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటీ,
3) మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పథకాల ప్రత్యేక కమిటీ
4) పారిశుద్ధ్య, ఆరోగ్య ప్రత్యేక కమిటీ, 5) క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ,
6) మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటి, 7) మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటి,
8) రోడ్లు, డ్రైయిన్లు, వంతెనలు,ఫ్లై-ఓవర్లు, భవనాల ప్రత్యేక కమిటి,
9) విద్యా విషయక ప్రత్యేక కమిటీ, 10) లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీ,
11) ప్రజా ఫిర్యాదుల కమిటి

చట్టములో నిర్దేశించిన 98వ సెక్షనులోని సబ్ సెక్షను (4) ప్రకారము పై ప్రత్యేక కమిటీలు అందుగల సభ్యుల నుండి ది.21.12.2006న ఒకరిని ఛైర్మన్ గాను మరియొకరిని డిప్యూటి ఛైర్మన్ గాను ఎన్నుకొనబడి తదాది నుండి ప్రత్యేక కమిటీలు నిర్వహించబడుచున్నవి. ప్రత్యేక కమిటీ యొక్క కాల పరిమితి ఒక సంవత్సర కాలము మాత్రమే, సదరు బైలా నెం.4 ప్రకారము 11 ప్రత్యేక కమిటీలు ది.21.12.2006 నుండి కాల దోషము పట్టుచున్నవి. కావున పైన చెప్పిన ప్రత్యేక కమిటీలు వాటి సభ్యులు, ఛైర్మన్ విషయముపై మరియు డిప్యూటి ఛైర్మన్‌ల విషయముపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచన కౌన్సిలు ముందుంచటమైనది.(ఆర్.సి.యం1. 60316/2005)

76/525- కృష్ణాజిల్లా, వత్సవాయి మండలం మాచినేని పాలెంలో గల మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూలులో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి బి.మేరి సరోజిని గారు తమ భర్త శ్రీ జె.విద్యాసాగర్ మన కార్పోరేషన్‌లో వర్కు ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్నారనియూ, తమను స్పౌస్ కేసు క్రింద విజయవాడ కార్పోరేషన్ నందలి స్కూలుకు బదిలీ చేయవలసినదిగా కోరుచూ ధరఖాస్తు చేసియున్నారు. వారు మరల తమ అర్జీలో మన గాంధీజి మున్సిపల్ కార్పోరేషన్ హై స్కులులో సెకండరీ గ్రేడు టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి బి.అరుణ కుమారి, సెకండరీ గ్రేడ్ టీచర్ తమ స్నేహితురాలు అనియూ, తాము పనిచేస్తున్న స్థానమునకు వెళ్లుటకు అంగీకారము తెలుపుతూ తమ డిక్లరేషన్‌ను ఇచ్చియున్నారనియూ, కావున తమ అర్జీని ప్రభుత్వమునకు పరస్పర బదలీపై సిఫారసు చేయవలసినదిగా కోరియున్నారు.

శ్రీమతి బి.అరుణకుమారి గారు కూడా పైన పేర్కొనబడిన విధముగా బదిలీ కొరకు ధరఖాస్తు చేసియున్నారు. కావున ఈ పరస్పర బదిలీ వలన టీచర్ పోస్టులు ఖాళీ అగుట లేదు. కనుక మరొక టీచరు ఆస్థానములో వచ్చుచున్నందున కార్పోరేషన్‌కు కలుగు నష్టములు ఏవియూ లేనందున వారి పరస్పర బదిలీను ప్రభుత్వమునకు కౌన్సిలు వారి ఆమోదముతో పంపుటకు ప్రతిపాదన చేయడమైనది. కావున సదరు ప్రతిపాదనపై తగు నిర్ణయము చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.(ఆర్.సి.కె3-35968/2003)

77/526- విజయవాడ నగరపాలక సంస్థలో ది.31-03-2006 తేది నాటికి 240 టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నవి. ఇందులో 140 పోస్టుల కొరకు జిల్లా పరిషత్ స్కూళ్ళలో పనిచేస్తున్న టీచర్లు తమను స్పౌసు కేసు క్రింద / వైద్యం కొరకు కాని మన కార్పోరేషన్ స్కూళ్ళకు బదిలీ కోరుతూ ధరఖాస్తులు చేసియున్నారు. వారి ధరఖాస్తులను గతములో కౌన్సిలువారి ఆమోదముతో ప్రభుత్వమునకు సిఫార్సు చేయడమైనది.

మిగిలిన 100 పోస్టులను డి.ఎస్.సి. ద్వారా భర్తీ చేయవలసినదిగా ప్రభుత్వమును కోరడమైనది.

తదుపరి 23 పోస్టులు ఖాళీలు ఏర్పడినవి. ది.1-4-2006 నుండి .ది.31-12-2006 తేదీ వరకు మరొక 49 ధరఖాస్తులు అందియున్నవి. వారి వివరములను పట్టికలో జతపరచడమైనది.

ఇంతవరకు మన కార్పోరేషన్‌కు టీచర్ల పోస్టుల భర్తీ విషయముపై ఎటువంటి ఉత్తర్వులు అందియుండలేదు. కావున మిగిలిన 49 ధరఖాస్తులను కూడా కౌన్సిలు వారి ఆమోదముతో ప్రభుత్వమునకు సిఫార్సు చేయుటకు ఆఫీసు వారిచే ప్రతిపాదన చేయడమైనది. కావున మిగిలిన 49 మంది టీచర్ల బదిలీ ధరఖాస్తులను కూడా ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుతూ తీర్మానించవలసినదిగా కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె3-35968/2003)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.05-01-2007 శుక్రవారము మధ్యాహ్నము గం.3.00లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

<u>సభ్యుల హాజరు</u>

1. శ్రీమతి మల్లిక బేగం,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ వెంకట సత్యనారాయణ
3. శ్రీ ముసునూరి సుబ్బారావు
4. శ్రీ కలపాల అంబేద్కర్
5. శ్రీమతి అన్నే ప్రసన్న
6. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి నల్లూరి ఉషారాణి
9. శ్రీమతి కోనేరు రమాదేవి
10. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
13. శ్రీమతి కోగంటి విమలకుమారి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
16. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
17. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
18. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
19. శ్రీమతి కాజా సరోజ
20. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
21. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
22. శ్రీ అడపా శేషగిరి
23. శ్రీ కాశీనాధ్ దోనేపూడి
24. శ్రీ కోరాడ రామ్మోహన రావు
25. శ్రీ బుద్దా జగన్నాధం
26. శ్రీ యలకల చలపతి రావు
27. శ్రీ ఖాదర్
28. శ్రీ పత్తి నాగేశ్వర రావు
29. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
30. శ్రీ తాజ్‌నోత్ దాసు
31. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
32. శ్రీమతి కోళ్ళ సుధారాణి
33. శ్రీ షేక్ కరిముల్లా
34. శ్రీమతి సుఖమంచి శైలజ
35. శ్రీమతి చిలకా సలోమి
36. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
37. శ్రీ బోయి సత్యబాబు
38. శ్రీ మహదేవు అప్పాజీరావు
39. శ్రీ నూకల నాగేశ్వర రావు
40. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
41. శ్రీ కునుకు రాజశేఖర్
42. శ్రీమతి వీరమాచినేని లలిత
43. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
44. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
45. శ్రీ సామంతపూడి నరసరాజు
46. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
47. శ్రీ మీసాల రాజేశ్వర రావు
48. శ్రీ దోనేపూడి శంకర్
49. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
50. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
51. శ్రీ ఎరుబోతు రమణారావు
52. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
53. శ్రీ గోగుల రమణారావు
54. శ్రీ చిగురుపాటి బాబూరావు
55. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
56. శ్రీమతి మురిపాల సత్యవతి
57. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

<u>ఎక్స్-ఆఫిషియో సభ్యులు</u>:-

58. శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ.,
    విజయవాడ పశ్చిమ నియోజక వర్గము.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u>:-

59. శ్రీ మునీర్ అహ్మద్

సభకు మేయరు శ్రీమతి మల్లిక బేగం గారు అధ్యక్షత వహించిరి.

* * *

| | |
|---|---|
| 1/450 | ధృవపరచడమైనది |
| 2/451 | ప్రశ్నలు - జవాబులు |
| 3/452 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 4/453 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది |
| 5/454 | వాయిదా వేయడమైనది |

6/455 విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది

7/456 ఒక సంవత్సర కాలములో సదరు లైబ్రరీ నిర్మాణం పూర్తి చేయవలసినదిగా గ్రంధాలయ సంస్థ, కృష్ణాజిల్లా వారిని కోరుతూ తీర్మానించడమైనది

**8/457 –** ~~ఈ అంశమునకు సంబంధించిన విషయమును అన్ని పక్షముల సభ్యులు వెలుబుచ్చిన అభిప్రాయములను పరిగణలోనికి తీసుకొని ఈ అంశమును ఈ సమావేశములో~~ నిరాకరిస్తూ తదుపరి సమావేశము నందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించడమైనది.

9/458 వాయిదా వేయడమైనది

10/459 వాయిదా వేయడమైనది

<u>సభాధ్యక్షుల వారు మేజారిటి సభ్యుల ఆమోదముతో సభను ది.06-01-2007 శనివారం ఉదయం 10-30 గంటలకు వాయిదా వేసినట్లు ప్రకటించినారు.</u>

ది.06-01-2007 శనివారం ఉదయం 10-30 గంటలకు వాయిదా వేయబడిన సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ హాజరైనారు.

1. శ్రీమతి తాడి శకుంతల, 2. శ్రీమతి అఫ్రీన్ సుల్తానా 3. శ్రీ యలకల చలపతి రావు, 4. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు, 5. శ్రీమతి కోళ్ళ సుధారాణి, 6. శ్రీమతి వీరమాచినేని లలిత, 7 శ్రీ ఎరుబోతు రమణారావు, 8. శ్రీమతి వీర్ల వరలక్ష్మి, కో-ఆప్టెడ్ మెంబర్లు: 1. శ్రీ సంపర రామ్మోహన రావు, 2. శ్రీ కోరాడ విజయకుమార్, 3. శ్రీమతి చలసాని లలితా దేవి, 4. శ్రీమతి కడియం చారమ్మ మరియు ఎక్స్-ఆఫిషియో మెంబర్లు: 1. శ్రీ లగడపాటి రాజగోపాల్, 2. శ్రీ షేక్ నాసర్ వలీ, 3. శ్రీ వంగవీటి రాధాకృష్ణ, 4. శ్రీ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) గార్లు.

11/460 నగరపాలక సంస్థకు చెందిన జిమ్‌లలో పనికిరాని పరికరాలు రిపేర్లు చేయవలసినదిగాను అదనంగా అవసరమైన చోట నూతన పరికరాలను ఏర్పాటు చేసి, అందులో పనిచేయుచున్న కోచ్‌లకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ (NIS) వారు వేతనాలు చెల్లించవలసినదిగా తీర్మానించడమైనది.

12/461 రికార్డు చేస్తూ యూరినల్స్ ఉపయోగించినందుకు రుసుము వసూలు చేయరాదనియూ స్నానమునకు ఉపయోగించినందుకు రూ.3 మాత్రమే వసూలు చేయవలెనని తీర్మానించడమైనది.

13/462 సదరు "5" ప్రదేశాలలో టాయిలెట్స్ నిర్మాణమునకు ఓపెన్ టెండర్స్ పిలువ వలసినదిగా తీర్మానించడమైనది.

14/463 ఆఫీసు సూచన ఆమోదించడమైనది
15/464 ఆఫీసు సూచన ఆమోదించడమైనది
16/465 ఆఫీసు సూచన ఆమోదించడమైనది
17/466 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

18/467 కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది

19/468 ఆఫీసు సూచన ఆమోదించడమైనది
20/469 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

21/470 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

22/471 ప్రతిపాదన ఆమోదించడమైనది

23/472 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది
24/473 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

25/474 & "మేయర్-ఇన్-కౌన్సిల్" విధానమును రాష్ట్రములో అమలు చేయవలసినదిగా
65/514 రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

26/475 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

27/476 ప్రతిపాదన ఆమోదించడమైనది.

28/477 R.W.A. విధి విధానాలతో ఆఫీసు రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది

29/478 వాయిదా వేయడమైనది

30/479 ప్రతిపాదన ఆమోదించడమైనది

31/480 నేతాజి రోడ్డులోని కమ్యూనిటీ హాలునకు రిపేర్లు చేయుటకు ఆమోదించడమైనది

32/481 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

33/482 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

34/483 ప్రతిపాదన ఆమోదించడమైనది
35/484 ప్రతిపాదన ఆమోదించడమైనది
36/485 ప్రతిపాదన ఆమోదించడమైనది

37/486 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

38/487 విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది

39/488 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

40/489 ప్రతిపాదన ఆమోదించడమైనది

41/490 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

42/491 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది
43/492 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

44/493 ప్రతిపాదన ఆమోదించడమైనది
45/494 ప్రతిపాదన ఆమోదించడమైనది

46/495 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

47/496 ప్రతిపాదన ఆమోదించడమైనది
48/497 ప్రతిపాదన ఆమోదించడమైనది

49/498 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

50/499 ప్రతిపాదన ఆమోదించడమైనది

51/500 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

52/501 ప్రతిపాదన ఆమోదించడమైనది
53/502 ప్రతిపాదన ఆమోదించడమైనది

54/503 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది
55/504 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది
56/505 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

57/506 ప్రతిపాదన ఆమోదించడమైనది
58/507 లైటింగ్ కమిటీకి రిఫర్ చేయడమైనది

59/508 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

60/509 తిరస్కరించడమైనది

61/510 ప్రతిపాదన ఆమోదించడమైనది
సదరు పై అంశముపై C.P.I.(M) సభ్యులు సభ నుండి వాకౌట్ చేసినారు

62/511 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

63/512 ప్రతిపాదన ఆమోదించడమైనది
64/513 ప్రతిపాదన ఆమోదించడమైనది
66/515 ప్రతిపాదన ఆమోదించడమైనది
67/516 ప్రతిపాదన ఆమోదించడమైనది
68/517 ప్రతిపాదన ఆమోదించడమైనది
69/518 ప్రతిపాదన ఆమోదించడమైనది
70/519 ప్రతిపాదన ఆమోదించడమైనది
71/520 ప్రతిపాదన ఆమోదించడమైనది

72/521 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది

73/522 జి.ఓ.యం.ఎస్.నెం.572, MA & UD డిపార్ట్‌మెంట్ ది.8-11-2006ను రికార్డు చేయడమైనది. క్యాన్సర్ నివారణ విభాగాన్ని ఏర్పాటు చేయుటకు M/s.ఆంధ్రా హాస్పటల్స్ విజయవాడ వారికి మరో 300 చ.గ.ములు ఎలాట్ చేయుటకు అనుమతినిస్తూ, సదరు 300 చ.గ.లకు సాంవత్సరిక అద్దెగా రూ.5 లక్షలుగా నిర్ణయిస్తూ, 12 సంవత్సరములకు లీజుకిచ్చుటకునూ, లీజు కాలము పూర్తి అయిన పిదప సదరు కట్టడములతో సహా నగరపాలక సంస్థకు అప్పగించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

74/523 ఆఫీసు సూచన ఆమోదించుచూ " 1 " నందు గల ఆర్థిక, ఆడిట్ కమిటీని రద్దుపరచి నెం."10" నందు గల లైటింగ్, పార్కుల కమిటీ నందు పార్కులు తొలగించి పార్కులు, సాంస్కృతిక కార్యక్రమాల కమిటీగా ఏర్పాటు చేయుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

75/524 వాయిదా వేయడమైనది

76/525 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

77/526 విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది

సభాధ్యక్షుల వారు రాత్రి గం.7.45ని॥లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.